RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 170 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

బుధవారం 19, అక్టోబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,




బిసిసిఐ అధ్యక్షుడిగా రోజర్ బిన్నీ 2లో




రండి..తేల్చుకుందాం మీతో ఇక యుద్ధమే.. 5లో

## కేదార్‌నాథ్ వద్ద కుప్పకూలిన
# యాత్రికుల హెలికాప్టర్

**ఇద్దరు పైలెట్లు, నలుగురు ప్రయాణికులు దుర్మరణం**

హరిద్వార్,అక్టోబర్18(ప్రజామంటలు): కేదార్‌నాథ్‌కు యాత్రికులను తీసుకుని వెళుతున్న హెలికాప్టర్ కుప్పకూలింది. వాతావరణం అనుకూలించక హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు పైలెట్లు, ఐదుగురు యాత్రికులు మృతి చెందారు. కేదార్‌నాథ్ ఆలయానికి 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫాటా దగ్గర ఈ ఘటన జరిగింది. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. మిగతా... 2లో



## "నేడు బీజేపీలోకి
# బూర"



**నేడు బిజెపిలో చేరనున్న బూర నర్సయ్య గౌడ్**

**ఢిల్లీ పెద్దల సమక్షంలో కండువా కప్పుకోనున్న బూర**

**మునుగోడులో సమీకరణాలు మారుతాయంటున్న బిజెపి**

హైదరాబాద్,అక్టోబరు18(ప్రజామంటలు):: బీజేపీలో బూర నర్సయ్య గౌడ్ చేరికకు ముహూర్తం ఖరారు అయ్యింది. బుధవారం బీజేపీ జాతీయ నేతల సమక్షంలో కమలం కండువా కప్పుకోనున్నారు. ఈ మేరకు ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారు. ఇప్పటికే బిజెపి అగ్రనేతలతో భేటీ అయిన బూర పార్టీలో చేరేందుకు రంగం సిద్దం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్, కిషన్ రెడ్డి కూడా పాల్గొంటారు. జెపి నడ్డా, అమిత్‌షా సమక్షంలో పార్టీలో చేరుతారని తెలుస్తోంది. మరోవైపు బూర చేరికతో మునుగోడులో బిజెపికి సానాకూలం కాగలదని భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో బిసి ఓట్లు అధిక సంఖ్యలో ఉన్నాయి. ఇదిలావుంటే మునుగోడు టికెట్ బీసీలకు పరిశీలించండి అని తాను అడగడాన్ని కూడా వాళ్లు భరించలేకపోయారని టిఆర్ఎస్ పార్టీని వీడిన బూర ఆవేదన చెంది పార్టీకి రాజీనామా చేశారు. బీసీలకు టికెట్ అడిగితే తప్పేంటి? తాను బీసీలకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేసిన తర్వాత.. మునుగోడు బై పోల్‌కు సంబంధించి టీఆర్ఎస్ పార్టీలో అంతర్గతంగా చాలా మీటింగ్‌లు జరిగాయని బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. వాటికి నన్ను పిలవలేదు. కనీసం నాకు సమాచారం ఇవ్వలేదు. ఇస్తే తీసుకోవాలే కానీ.. బయట అడగడం ఏమిటి? ఇది ఆగాలంటే బూర నర్సయ్య గౌడ్‌ను కట్ చేయాలని టీఆర్ఎస్ మీటింగ్‌లలో మిగతా... 2లో



ఒక్క కుటుంబం కోసం
**తెలంగాణ వచ్చిందా..?** 2లో



# జోక్యం చేసుకోం

- సింబల్స్ జోలికి వెళ్లలేమన్న హైకోర్టు
- ఈ దశలో జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ
- గుర్తులపై టిఆర్ఎస్ పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్,అక్టోబర్18(ప్రజామంటలు): కారు గుర్తును పోలిన సింబల్స్ తొలగించాలన్న టీఆర్ఎస్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఎన్నికల పక్రియ కొనసాగుతున్నందున ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కారు గుర్తును పోలిన రోడ్ రోలర్, రోటీ మేకర్ సహా 8 సింబల్స్ తొలగించాలని టీఆర్ఎస్ నేతలు మిగతా... 2లో

## జయలలిత మరణంలో
# అనుమానాలున్నాయి

- సరైన సమయంలో వైద్యం అందలేదు
- అపోలో వైద్యుల తీరుపైనా అనుమానాలు
- ఆర్ముగం కమిటీ నివేదిక సమర్పణ

చెన్నై,అక్టోబర్18 (ప్రజామంటలు): దివంగత తమిళనాడు మాజీ సీఎం జయలలిత మరణ రహస్యంపై ఆర్ముగస్వామి



నివేదికలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తమిళనాడు ప్రభుత్వం అసెంబ్లీలో ఈ నివేదికను బహిర్గతం చేసింది. జయలలిత మరణం సమయంలో శశికళను ఆమె దూరం పెట్టినట్టు నివేదికలో ఉంది. జయకు, శశికళకు మధ్య ఆ సమయంలో విభేదాలు ఉన్నట్టు తెలిపింది. జయలలిత మరణంలో శశికళ పాత్రపై లోతైన దర్యాప్తు అవసరమని కమిటీ తమిళనాడు ప్రభుత్వానికి సూచించింది. జయలలితకు ట్రీట్‌మెంట్ చేసిన డాక్టర్ల తీరును కూడా ఆర్ముగస్వామి కమిటీ తప్పుపట్టింది. అపోలో ఆస్పత్రి వర్గాలు సరైన సమాచారం ప్రజలకు ఇవ్వలేదని తెలిపింది. అప్పటి మిగతా... 2లో



## భారత రాజ్యాంగానికి
# మోడీ సర్కార్ తూట్లు

- రాజకీయ హిందుత్వం కోసం పాకులాడుతున్న మోడీ
- సిపిఎం పార్టీ 103వ వార్షికోత్సవాల్లో సీతారాం ఏచూరీ

కోల్‌కతా,అక్టోబర్18(ప్రజామంటలు): భారత రాజ్యాంగానికి మోడీ సర్కార్ తూట్లు పొడుస్తున్నదని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మండిపడ్డారు. సిపిఎం పార్టీ 103వ వార్షికోత్సవాలను పశ్చిమ బెంగాల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకకు సంబంధించి కోల్‌కతాతో పాటు జిల్లాల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. కోల్‌కతాలోని ప్రమోద్ దాస్‌గుప్తా ఆడిటోరియమ్‌లో జరిగిన ప్రధాన కార్యక్రమంలో బెంగాలీ మార్క్సిస్ట్ పీరియాడికల్ వెబ్‌సైట్ 'మార్క్సబడి పాథ్' ను ఏచూరి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ కార్యదర్శి, ఎడిటర్ ఎండి.సలీమ్, అసిస్టెంట్ ఎడిటర్ శంతను దేవ్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీతారాం ఏచూరి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలైన ఆర్థిక సార్వభౌమాధికారం, సామాజిక న్యాయం, ఫెడరలిజం, లౌకికవాదాలకు బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని అన్నారు. ఇటీవల విడుదలైన మిగతా... 2లో

## మునుగోడు అభివృద్ధిపై ఎక్కడైనా సరే...
# చర్చకు సిద్ధం..

- మా నాన్న చేసిన అభివృద్ధి తప్ప టిఆర్ఎస్ చేసిందేమీ లేదు
- బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు దమ్ముంటే చర్చకు రావాలన్న స్రవంతి
- స్రవంతిని గెలిపించి మునుగోడు ఆత్మగౌరవం నిలబెట్టాలన్న రేవంత్



నల్లగొండ,అక్టోబర్18(ప్రజామంటలు): మునుగోడు అభివృద్ధిపై ఎక్కడైనా సరే చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి సవాల్ విసిరారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలపై ఎవరికెంత అవగాహన ఉందో చూద్దామన్నారు. మునుగోడు ప్రజల ఆవేదన ఎవరికి ఎక్కువ అర్థమవుతుందో తేల్చుకుందామన్నారు. ప్రలోభాలకు గురి చేసే వారికి మునుగోడు ప్రజలు త్వరలోనే బుద్ది చెబుతారన్నారు. ఆడబిడ్డ శక్తి ఏమిటో మునుగోడు ప్రజలు ఉపఎన్నికలో చూపబోతున్నారన్నారు. కావాలని ఎన్నిక తీసుకుని వచ్చి సవాళ్లు విసురుతున్న వారికి తన సవాల్ స్వీకరించాలన్నారు. టిఆర్ఎస్, బిజెపిలు ఈ ప్రాంతాన్ని ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కేవలం తన తండ్రి గోవర్ధన్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే ఇక్కడ ఉందన్నారు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నా ఏం ఒరగలేదన్నారు. తంగేడుపల్లిలో పాల్వాయి స్రవంతి రేవంత్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా... 2లో




# ఎన్ఐఏ తనిఖీలు


- ఉగ్రవాద గ్రూపులతో సంబంధాలు
- పలు ప్రాంతాల్లో ఎన్ఐఎ సోదాలు
- కొనసాగుతున్న రెండోరోజు దాడులు

న్యూఢిల్లీ,అక్టోబరు18(ప్రజామంటలు): ఉగ్రవాద గ్రూపులతో సంబంధంపై కొనసాగుతున్న కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని మిగతా... 2లో


## గుజరాత్‌లో స్కూళ్ల
# స్వరూపం మార్చేస్తాం

- ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా

న్యూఢిల్లీ,అక్టోబర్18 (ప్రజామంటలు): గుజరాత్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదిలోపు ఎనిమిది నగరాల్లో ప్రతి నాలుగు కిలోమీటర్లకు ఒక ప్రభుత్వ పాఠశాలను నిర్మిస్తామని ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా హమీ ఇచ్చారు. ఆప్ బృందం చేసిన పాఠశాలల మ్యాపింగ్ ప్రకారం గుజరాత్‌లోని మిగతా... 2లో



## ప్రజానాడి






## సైబరాబాద్ ట్రాఫిక్‌పై
# ఆపరేషన్ రోప్

- కరోనా అనంతరం 18శాతం వాహనాల పెరుగుదల
- అవగాహన కల్పించిన సీపీ సీవీ ఆనంద్
- ట్రాఫిక్ కంట్రోల్‌పై సైబరాబాద్ పోలీసులకు అవగాహన

హైదరాబాద్,అక్టోబర్18 (ప్రజామంటలు): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు ఆపరేషన్ రోప్‌పై సైబరాబాద్ పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ మిగతా... 2లో

## క్రెడిట్ ఆధారిత
# డిటెన్షన్ సడలింపు

- జేఎన్టీయూ అధికారులకు గవర్నర్ అభినందన

హైదరాబాద్,అక్టోబర్18 (ప్రజామంటలు): క్రెడిట్ ఆధారిత డిటెన్షన్ సడలించినందుకు జేఎన్టీయూ అధికారులకు గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ అభినందనలు తెలిపారు. అక్టోబర్ 15వ తేదీన భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ట్విట్టర్ స్పేస్ ద్వారా విద్యార్థులు... యువతతో గవర్నర్ సంభాషించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ విద్యార్థులు క్రెడిట్ ఆధారిత డిటెన్షన్ విధానం వల్ల తమకు జరుగుతున్న నష్టాన్ని గవర్నర్‌కు వివరించారు. సమస్యను పరిష్కరిస్తామని విద్యార్థులకు గవర్నర్ హామీ ఇచ్చారు. గవర్నర్ విజ్ఞప్తి మేరకు క్రెడిట్ ఆధారిత డిటెన్షన్ విధానాన్ని సడలిస్తున్నట్టు జేఎన్టీయూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళి సై అధికారులకు మిగతా... 2లో



## బిజెపి కార్యకర్తలకు
# ప్రగతిభవన్ నుంచి ఫోన్లు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్18 (ప్రజామంటలు): టీఆర్ఎస్ మీద ప్రజల్లో వ్యతిరేకత ఉందని,అందుకే ఆ పార్టీ తొండి ఆట ఆడుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బీజేపీ కార్యకర్తలకు ప్రగతి భవన్ నుంచి ఫోన్లు వెళ్తున్నాయన్నారు. బీజేపీ నేతల వెంట మంత్రులు తిరిగి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. లేదంటే విహార యాత్రలకు వెళ్ళడానికి అయ్యే ఖర్చు మొత్తం తామే భరిస్తామంటూ ప్రలోభాలకు గురిచేస్తున్నారన్నారు. అంగట్లో మిగతా... 2లో



### మునుగోడు అభివృద్ధిపై ఎక్కడైనా సరే...

# చర్చకు సిద్ధం..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడిన ఆమె.. మద్యంతో ఎన్నికల్లో గెలవాలని అనుకునే వారికి తగిన బుద్ధి చెప్పాలని... మీ భవిష్యత్తును మద్యానికి, డబ్బులకు తాకట్టు పెట్టొద్దని సూచించారు. మీ ఓటుతో తనను ఆశీర్వదిస్తే.. ప్రాణం ఉన్నంత వరకు మీ కోసం కొట్లాడుతానని పాల్వాయి స్రవంతి అన్నారు. మునుగోడులో గెలుపు కోసం అన్ని పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ నుంచి రాజగోపాల్ రెడ్డి బరిలో ఉన్నారు. టీఆర్ఎస్ నుంచి నుంచి మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రచారం చేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇవాళ్టి నుంచి ప్రచారం షురు చేశారు. ఇక పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా మునుగోడులో పాల్వాయి స్రవంత తరపున ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్, బిజెపిల కుమ్మక్కు రాజకీయాలను వమ్ము చేయాలన్నారు. ఈ రెండు పార్టీలను బొందపెడితేనే ప్రజలు బాగు పడతారని అన్నారు. కాంగ్రెస్ మాత్రమే ప్రజలకు అండదండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాకు కృతజ్ఞతగా పాల్వాయి స్రవంతిని గెలిపించాలన్నారు.



ఇకపోతే సంతలో పశువుల కంటే హీనంగా అమ్ముడు పోతున్నారన్నారు. ఆ నాయకుల వెంట ప్రజలు వెళ్లేం దుకు సిద్ధంగా లేరని, ఈ విషయాన్ని వారు గమనించాలని హితవు పలికారు. మునుగోడు ప్రజల్ని కొనుగోలు చేసేందు కు బీజేపీ, టీఆర్ఎస్ పోటీలు పడుతున్నాయన్నారు. మునుగోడు ప్రజల నమ్మకానికి, నాయకుల అమ్మకానికి మధ్య ఎన్నిక జరుగుతోందని, ఈ ఎన్నికలో చైతన్యవంతమైన ఇక్కడి ప్రజలు నమ్మకాన్ని గెలిపించాలని కోరారు. మునుగోడు అభివృద్ధికోసమే పార్టీ మారానని పదేపదే చెబుతున్న రాజగోపాల్‌రెడ్డి ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్న పార్టీని వీడి ముగ్గురు ఉన్నపార్టీలో చేరి ఏం అభివృద్ధి సాధిస్తారని ప్రశ్నించారు. దాచుకున్న, దోచుకున్న డబ్బులతో మునుగోడు ప్రజలను కొనుగోలు చేసేందుకు టీఆర్ఎస్, బీజేపీ పోటీలు పడుతున్నాయని ఆరోపించారు. ఒకరు రూ.30వేలు ఇస్తే మరొకరు రూ.40 వేలు ఇస్తామంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. ఎవరెన్ని డబ్బులు ఇచ్చినా ఓటు మాత్రం కాంగ్రెస్‌కు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక ఆడబిడ్డకు టిక్కెటు ఇచ్చి పంపిస్తే ఆడబిడ్డను ఓడగొట్టేందుకు ఢిల్లీ నుంచి కొందరు, గజ్వేల్ ఫాం హౌస్ నుంచి మరికొందరు దిగుతున్నారని అన్నారు. ఆడపడుచుల ఆత్మగౌరవం పెంచేందుకు స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధిచేసేందుకు సమభావన సంఘాలు ఏర్పాటుచేసి పావలా వడ్డీకి రుణాలు ఇచ్చింది కూడా కాంగ్రెస్సే అన్నారు. 2014 నుంచి 2018 వర కు టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని ఆరోపించారు. నాడు కాంగ్రెస్ పార్టీ పేదలకు భూములు పంచితే నేటి టీఆర్ఎస్ ప్రభుత్వం పేదలు సాగుచేసుకుంటున్న భూములను గుంజుకునేందుకు యత్నిస్తోందన్నారు. రాష్ట్రంలో, దేశంలో ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. అదేవిధంగా ఎందరికో అవకాశం ఇచ్చిన మునుగోడు ప్రజలు ఈ సారి ఓ ఆడబిడ్డకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గానికి ఏమైనా చేశా రా అని ప్రశ్నించారు.

### భారత రాజ్యాంగానికి

# మోడీ సర్కార్ తూట్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ ఆహార సూచిలో భారత్ అట్టడుగున నిలిచిందని అన్నారు. ప్రభుత్వం ఆకలి, ఆర్థిక వ్యవస్థపై




దృష్టి సారించడానికి బదులుగా మోడీ ప్రభుత్వం తన రాజకీయ హిందుత్వ వాదనను పటిష్టం పరుచుకునేం దుకు మైనారిటీ వర్గంలో అంతర్గత శత్రువు కోసం వెతుకుతోందని మండిపడ్డారు. భూపోరాటాలు, లౌకిక వాదం, భాషాప్రయుక్త రాష్ట్రాలపై స్వతంత్ర భారత దేశానికి ఆధారమైనవన్నీ కూడా ప్రస్తుత పాలనలో పూర్తిగా నిర్వీర్యమవుతున్నాయని వివరిం చారు. భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) ప్రాధాన్యతలు దారితప్పు తున్నాయని అన్నారు. రాజకీయ పార్టీల ఉచిత హామీలను గురించి పదే పదే మాట్లాడుతూ.. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా జరుగుతున్న అవినీతిపై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్టోరల్ బాండ్లతో బిజెపి భారీ లబ్ధి పొందుతున్న విషయాన్ని గుర్తించాల్సి వుందని అన్నారు. ఆపరేషన్ కమలం పేరుతో బిజెపి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక ప్రభుత్వాలను కూల్చివేసిన విషయాన్ని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా పోరాటాలు జరుపుతున్నా ఎన్నికల్లో ఎందుకు విజయం సాధించడం లేదో ప్రశ్నించుకోవాలన్నారు. ప్రజలలో హేతుబద్ధమైన, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించాలని అన్నారు. వామపక్షాలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. లౌకిక విస్తృత ఐక్యతన రాష్ట్రాల ప్రాతిపదికన విస్తరించాలని అన్నారు. టిఎంసి ప్రభుత్వంలో పశ్చిమబెంగాల్‌లో అవినీతి పెరిగిపోయిందని అన్నారు. బిజెపి వ్యతిరేక, టిఎంసి వ్యతిరేక ఓట్లను దక్కించుకునేందుకు యత్నించాలని అన్నారు. పశ్చిమబెంగాల్ రాజ్యసభ సభ్యునిగా ఉన్న సమయంలో శారదా స్కాంను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. రాష్ట్రంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులకు టిఎంసి వేదిక కల్పించిందని.. దీంతో టిఎంసికి బిజెపి సహకరిస్తోందని అన్నారు. పశ్చిమబెంగాల్‌లో సిపిఎం పునరుద్ధరణకు ప్రజలు సహకరించాలని, దేశంలో పాలన మార్పుకు బెంగాల్‌లో మార్పే ఆదర్శం కావాలని అన్నారు. రాష్ట్రంలో పార్టీ పునరుజ్జీవం గురించి సోషల్‌మీడియాలో వస్తున్న వార్తలు దేశవ్యాప్తంగా ప్రజలను ఉత్సాహపరుస్తున్నాయని అన్నారు. 1920లో పార్టీ ఏర్పాటు సమయంలో... ప్రాథమిక సూత్రం స్వతంత్ర భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించడమని, కానీ ప్రస్తుతం లక్ష్యం భారత్‌ను రక్షించడం, మోడీ ప్రభుత్వాన్ని మార్చడం అని ఆయన అన్నారు.

# జోక్యం చేసుకోం


(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ధర్మాసనం ఎలక్షన్ కమిషన్‌కు నోటీసులు జారీ చేసింది. కోర్టు విచారణకు హాజరైన ఈసీ అధికారులు మునుగోడు బైపోల్ కోసం స్వతంత్ర అభ్యర్థులకు ఇప్పటికే గుర్తులు కేటాయించామని హైకోర్టుకు విన్నవించారు. ఈ సమయంలో గుర్తులు మార్చలేమని చెప్పారు. ఈసీ వాదనలతో ఏకీభవించిన న్యాయ స్థానం ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఇదిలా వుంటే ఇండిపెండెంట్లకు సంబంధించిన 8 గుర్తులను రద్దు చేయాలని టీఆర్ఎస్ వేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్య క్షులు బండి సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన యారాగండ్లపల్లిలో మాట్లాడుతూ... న్యాయం ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో ఏదో ఒక వంకతో ఎన్నికలను ఆపాలని టీఆర్ఎస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. టీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా చివరకు న్యాయం గెలుస్తుందని... మునుగొడులో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి న్యాయస్థానంపై గౌరవం ఉందన్నారు. ఈ గుర్తులు టీఆర్ఎస్ పార్టీ పుట్టినప్పటి నుంచి ఉన్నాయని... ఇన్నాళ్లు లేని అభ్యంతరం ఇప్పుడేమి వచ్చిందో అని బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు.

### కేదార్‌నాథ్ వద్ద కుప్పకూలిన

# యాత్రికుల హెలికాప్టర్

(మొదటి పేజీ తరువాయి)



గుప్తకాశి నుంచి కేదార్‌నాథ్‌కు యాత్రికులను తీసుకెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. సీఎంకు స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్న అభినవ్ కుమార్ ఈ ఘటన గురించి వివరాలను వెల్లడించారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. యాత్రికులతో వెళుతున్న హెలికాప్టర్ గరుడ ఛట్టి దగ్గర కూలినట్లు తెలిసిందని.. ఎస్డీఆర్ఎఫ్ సహాయక బృందంతో పాటు జిల్లా అధికార యంత్రాగాన్ని కూడా స్పాట్‌కు పంపి అప్రమత్తం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరుపుతామని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి వెల్లడించారు.

# బిజెపి కార్యకర్తలకు ప్రగతిభవన్ నుంచి ఫోన్లు

(మొదటి పేజీ తరువాయి)

గొర్రెలను కొన్నట్టు అనేక గ్రామాల్లో అన్ని పార్టీల సర్పంచ్ లకు డబ్బులు ఇస్తున్నారని ఆరోపించారు. మునుగోడులో ఊరికొక ఎమ్మెల్యేను పెట్టి ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో మంత్రులు తిష్టవేసి నేరుగా ఓటర్లకు లిక్కర్, చికెన్, మటన్ పంపిణీ చేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం ఎన్ని వందల కోట్లు ఖర్చు చేసినా... ఎన్ని అడ్డదారులు తొక్కినా సరే ప్రజలు మార్పు కోరుకొని టీఆర్ఎస్ ను ఓడిస్తారని కిషన్ రెడ్డి తెలిపారు.

# క్రెడిట్ ఆధారిత డిటెన్షన్ సడలింపు

(మొదటి పేజీ తరువాయి)

అభినందనలు తెలిపారు. జేఎన్‌టీయూ పరిధిలోని కళాశాలల్లో ఇంజినీరింగ్‌లో చేరిన విద్యార్థులు ప్రతిఏటా నిర్దేశిత క్రెడిట్స్ సాధించాల్సి ఉంటుంది. అలాగే 75 శాతం హాజరు ఉంటేనే సెమిస్టర్ పరీక్షలు రాసేందుకు అనుమతిస్తారు. కరోనాతో రెండేళ్లు హాజరుతో పాటు క్రెడిట్ ఆధారిత డిటెన్షన్ విధానాన్ని యూనివర్సిటీ రద్దు చేసింది. ప్రస్తుతం సాధారణ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆ విధానాన్ని పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. ఈ విధానం ప్రకారం ఇంజినీరింగ్ విద్యార్థులు మొదటి ఏడాది నుంచి రెండో ఏడాదిలోకి వెళ్లాలంటే 18 క్రెడిట్స్, రెండో ఏడాది నుంచి మూడో ఏడాదిలోకి వెళ్లాలంటే 47 క్రెడిట్స్, 3 నుంచి నాలుగో ఏడాదిలోకి వెళ్లాలంటే 73 క్రెడిట్స్ సాధించాల్సి ఉంటుంది. ఇక లేటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాలు పొందిన విద్యా?ర్థులు రెండో ఏడాది నుంచి మూడో ఏడాదిలోకి వెళ్లాలంటే 25 క్రెడిట్స్, 3 నుంచి నాలుగో ఏడాదిలోకి వెళ్లాలంటే 51 క్రెడిట్స్ ఉండాలి. ఒకవేళ విద్యార్థులు నిర్దేశిత క్రెడిట్స్ సాధించలేకపోతే మరుసటి ఏడాదిలోకి ప్రవేశించే వీలుండదు.

### జయలలిత మరణంలో

# అనుమానాలున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

తమిళనాడు చీఫ్ సెక్రటరీ నేరానికి పాల్పడ్డారని వెల్లడించింది. జయలలితకు వెంటనే యాంజియోప్లాస్టీ చేయాలని నిపుణులు సూచించినప్పటికి ఆ ట్రీట్‌మెంట్ చేయలేదని కమిటీ తెలిపింది. జయలలిత మరణం వెనుక అనుమానాలు నివృత్తి చేసుకునేందుకు.. తమిళనాడు ప్రభుత్వం సెప్టెంబరు 2017లో మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్ముగస్వామి నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆర్ముగసామి కమిషన్ గత 5 సంవత్సరాలుగా వివిధ కోణాల్లో విచారించింది. జయలలిత సహచరులు, బంధువులు, అధికారులు, మాజీ మంత్రులతో మాట్లాడింది. ఆస్పత్రి వర్గాల నుంచి కూడా పలు వివరాలు తీసుకుంది. కమిటీ ప్రశ్నించిన 75 మంది సాక్ష్యులలో ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, చెన్నై అపోలో ఆస్పత్రి వైద్యులు, అప్పట్లో విధులలో ఉన్న చెన్నై పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారు. ఇలా 158 మందిని విచారించింది కమిషన్. చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో జయలలితకు అందిన చికిత్సపై అనుమానాలు నెలకొన్నాయి. జయలలిత నెచ్చెలి శశికళ.. పార్టీ నేతలు సహా ఎవ్వరినీ జయతో కలవనివ్వలేదు. ఈ నేపథ్యంలో పలు వదంతులు రావడంతో అపోలో ఆసుపత్రి, ఆమెకు చికిత్స అందించిన ఎయిమ్స్ వైద్యులను కూడా విచారించారు. అయితే జయలలితకు అందించిన చికి త్సలో ఎలాంటి లోపాలూ లేవని ఎయిమ్స్ వైద్యబృందం ఆర్ముగస్వామి కమిషన్‌కు తెలిపింది. జయలలిత 2016లో అనారోగ్యంతో మరణిం చాక.. కమిషన్ ఏర్పాటు తర్వాత అనేక మలుపులు తిరిగింది.

### గుజరాత్‌లో స్కూళ్ల

# స్వరూపం మార్చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

48,000 ప్రభుత్వ పాఠశాలల్లో 32,000 పాఠశాలలు అధ్వాన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆప్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, అహ్మదాబాద్, సూరత్, వడోదర, జామ్‌నగర్, రాజ్‌కోట్, భావ్‌నగర్, గాంధీనగర్, జునాగఢ్ వంటి ఎనిమిది నగరాల్లో ప్రతి నాలుగు కిలోమీటర్లకు ఒక ప్రభుత్వ పాఠశాలను నిర్మిస్తామని సిసోడియా చెప్పారు. ఈ ఎనిమిది నగరాల్లో ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ఉండేలా ప్రభుత్వ పాఠశాలను ఏడాదిలోగా నిర్మిస్తామని సిసోడియా తెలిపారు. రాష్ట్రంలోని 18,000 పాఠశాలల్లో తరగతి గదులు లేవన్న సిసోడియా.. ప్రభుత్వ బ్జడెట్‌లో విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. చాలా పాఠశాలలో ఉపాధ్యాయులు లేరన్నారు. గుజరాత్‌లో ఆప్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోపు ఖాళీలన్నింటినీ భర్తీ చేస్తామని సిసోడియా తెలిపారు.

# ఎన్ఐఏ తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. అందులో భాగంగా మంగళవారం పంజాబ్, హర్యానా, రాజస్తాన్‌తో పాటు ఢిల్లీలో ఎన్ఐసీ తనిఖీలు నిర్వహిస్తోంది. దేశ, విదేశాలలో ఉన్న ఉగ్రవాదులు, గ్యాంగ్‌స్టర్లు, డ్రగ్స్ స్మగ్లర్లు, ట్రాఫికర్లను చేధించే క్రమంలో అధికారులు ఈ సోదాలు నిర్వహిస్తున్నట్టు సమాచారం. రాష్ట్ర పోలీసు బలగాల సమన్వయంతో నిర్దిష్ట సమాచారం ఆధారంగా కొన్ని ప్రదేశాలలో ఏకకాలంలో ఈ దాడులను నిర్వహిస్తున్నామని ఎన్ఐఏ తెలిపింది. ఇదే తరహా తనిఖీలను సెప్టెంబర్ 12న ఎన్ఐఏ చేపట్టింది. పంజాబ్, హర్యానా, రాజస్తాన్, ఢిల్లీలోని దాదాపు 50 ప్రాంతాల్లో ఈ సోదాలను నిర్వహించింది. ఉగ్రవాద కదలికలు, గ్యాంగ్ స్టర్ కార్యకలాపాల సంబంధాల నేపథ్యంలో ఈ దాడులు చేపట్టినట్లు సన్నిహిత వర్గాలు పేర్కొన్నారు.

చాలా మంది ముఠా నాయకులు, సభ్యులు దేశం నుండి పారిపోయి వారి కార్యకలాపాలను ఇప్పుడు పాకిస్తాన్, కెనడా, మలేషియా ఆస్ట్రేలియాతో సహా విదేశాల నుండి నిర్వహిస్తున్నారని ఎన్ఐఏ మొదటిసారి మెగా రైడ్ చేసినప్పుడు తెలిపింది. పంజాబ్‌లో శౌర్య చక్ర అవార్డు గ్రహీత కామ్రేడ్ బల్వీందర్ సింగ్ హత్య వంటి కేసుల్లో ఎన్ఐఏ దర్యాప్తు జరుపుతున్నందున, ఈ కుట్రలు చాలా వరకు వివిధ రాష్ట్రాల జైళ్లలో నుండి జరుగుతున్నాయని, వ్యవస్థీకృత నెట్‌వర్క్ ద్వారా అమలు చేయబడుతున్నాయని వెల్లడైంది.

### ఒక్క కుటుంబం కోసం

# తెలంగాణ వచ్చిందా..?

- కెసిఆర్ కుటుంబం మాత్రమే బంగారం అయ్యింది
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ బిజెపి నేత తరుణ్ చుగ్
- చుగ్‌తో బూర నర్సయ్య గౌడ్ భేటీ..
- నేడు నడ్డా సమక్షంలో పార్టీలో చేరిక

**న్యూఢిల్లీ,అక్టోబర్18:** రాష్ట్రం బంగారు తెలంగాణ కాలేదని, కేవలం కేసీఆర్ ఫ్యామిలీ మాత్రమే బంగారమైందని రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్ చార్జ్ తరుణ్ చుగ్ అన్నారు. తన కుటుంబం



కోసం తెలంగాణ ప్రజలను కేసీఆర్ బలిచేశాడని ఆరోపించారు. బంగారు తెలంగాణను కేసీఆర్ చోరీ చేశారని ఆరోపించారు. తెలంగాణ కేవలం ఒక కుటుంబం కోసం మాత్రమే ఏర్పడిందన్నారు. ఎనిమిదేళ్లుగా రాష్ట్రంలో కుటుంబ పాలన వల్ల రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. డబుల్ బెడ్ రూమ్, దళిత బంధుతో సహా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని రాష్ట్రంలో సరిగా అమలు చేయడం లేదంటూ మండిపడ్డారు. ఏ ఉద్దేశం కోసం రాష్ట్రం ఏర్పడిందో ఆ కలను కేసీఆర్ నెరవేర్చలేదన్నారు. మహిళలు, యువకులు, డాక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల వారు రాష్ట్రంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం కోసం పాటుపడే ప్రతి ఒక్కరిని బీజేపీ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని తరుణ్ చుగ్ చెప్పారు. బంగారు తెలంగాణ బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. 1969 నాటి ఆశలను కేసీఆర్ వమ్ము చేశారని మండిపడ్డారు. బూర నర్సయ్య గౌడ్‌ను బీజేపీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బూర నర్సయ్యగౌడ్‌కు రాష్ట్రంలో మంచి పేరుందని, డాక్టర్‌గా ఉండి రాజకీయాల్లోనూ మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. రాజకీయాల్లో ఉండి ప్రజలకు చాలా సేవలు చేశారని చెప్పారు. మురికిని క్లీన్ చేయడానికి రాజకీయాల్లో బూర నర్సయ్య గౌడ్ వచ్చారని అన్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా సమక్షంలో బూర నర్సయ్య గౌడ్ బీజేపీలో చేరనున్నారు. ఢిల్లీలో తరుణ్ చుగ్‌ను బూర నర్సయ్య గౌడ్ కలిశారు. తెలంగాణ ఉద్యమానికి బీజేపీ సీనియర్ నాయకురాలు, దివంగత సుష్మా స్వరాజ్ మద్దతు తెలిపి, పార్లమెంటులోనూ ప్రత్యేక రాష్ట్రం కోసం తమ గళం వినిపించారని బూర నర్సయ్య గౌడ్ అన్నారు. తనలాంటి వాళ్లు ఎందరో తెలంగాణ ఉద్యమంలో పని చేశారని, ఇప్పుడు వారంతా దూరంగా ఉన్నారని చెప్పారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఎయిమ్స్, కేంద్ర విద్యాలయం, పాస్ పోర్టు కేంద్రం తీసుకొచ్చానని చెప్పారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ఉద్యమకారుల నోర్లు మూయబడ్డాయని చెప్పారు. బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. తాను పదవుల కోసం బీజేపీలోకి వెళ్లడం లేదన్నారు. తనలాంటి చాలామంది తెలంగాణ స్వప్నం కోసం పోరాటాలు చేశారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి సాధిస్తాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసమే తాను బీజేపీలోకి వెళ్తున్నట్లు చెప్పారు. తనతో పాటు భువనగిరి నియోజకవర్గం నుంచి చాలా మంది బీజేపీలో చేరబోతున్నారని తెలిపారు.

### సైబరాబాద్ ట్రాఫిక్‌పై

# ఆపరేషన్ రోప్

(మొదటి పేజీ తరువాయి)


పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. నగరంలోని రోడ్లపై ట్రాఫిక్ సజావుగా సాగేలా చూడడమే ఆపరేషన్ రోప్ ముఖ్య ఉద్దేశమన్నారు. ట్రాఫిక్ నిర్వహణలో గణనీయమైన మార్పు తీసుకు వచ్చినప్పుడే ప్రజలకు ఉపయోగమన్నారు. ట్రాఫిక్ నియంత్రణ , నిర్వహణ ప్రాథమిక సూత్రాలను సిబ్బందికి వివరించారు. పోలీసుల్లో ట్రాఫిక్ పోలీసుల విధులు భిన్నంగా ఉంటాయన్నారు. ట్రాఫిక్ పోలీసు సిబ్బంది వందశాతం ప్రజల మధ్యలో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అలాగే ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. ట్రాఫిక్ పోలీసులు క్షేత్రస్థాయిలో బయట ఉన్నప్పుడే సమస్యలు తెలుస్తాయి, ట్రాఫిక్ నియంత్రణ సాధ్యమన్నారు. ముందుగా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు గాను రోడ్ల పై ఎలా ఉండాలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎప్పటికప్పుడు స్పెషల్ డ్రైవ్స్ ఏర్పాటు చేయాలన్నారు. 2020 మార్చిలో కోవిడ్-19 మహమ్మారి కారణంగా పౌరులు తమ సొంత వాహనాలను ఉపయోగించడంతో కోవిడ్ అనంతరం రోడ్లపై కొత్తగా 18 శాతం కొత్తగా వాహనాలు రోడ్లపైకి వచ్చాయన్నారు. పెరిగిన వాహనాల రద్దీ దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఆపరేషన్ రోప్ అవసరం ఉందన్నారు. ఆపరేషన్ రోప్ లో భాగంగా ట్రాఫిక్ యాక్షన్ ప్లాన్ తయారు చేశామన్నారు. ట్రాఫిక్ సజావుగా ఉండాలంటే ఆక్రమణల తొలగింపుపై దృష్టి సారించాలన్నారు. చట్టప్రకారం కమర్షియల్ బిల్డింగ్‌లలో 40 శాతం పార్కింగ్ ఉండేలా చూడాలన్నారు. తాను హైదరాబాద్ లో అడిషనల్ సీపీ ట్రాఫిక్ గా ఉన్న సమయంలో ట్రాఫిక్ కు సంబంధించి అనేక కొత్త సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. సిబ్బంది సౌకర్యార్థం సమ్మర్ లో కిట్స్, కాలుష్యం నుంచి రక్షణకు గాగుల్స్, 30 శాతం ట్రాఫిక్ అలవెన్స్ కోసం ఎస్టిమేట్ కమిటీ తో సంప్రదింపులు, ట్రాఫిక్ కోసం ప్రత్యేకంగా బ్జడెట్ కోసం కృషి చేశానన్నారు. తాను గతంలో పని చేసిన ట్రాఫిక్ అనుభవాలను సిబ్బందితో పంచుకున్నారు. అనంతరం సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ.. సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సజావుగా ఉండేలా 'ఆపరేషన్ రోప్'ను ప్రారంభిస్తున్నామన్నారు.

నగర రోడ్లపై పౌరులు సాఫీగా ప్రయాణం సాగించేందుకు సైబరాబాద్ పరిధిలో ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్ ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ఇక నుంచి ఈ ఆపరేషన్‌లో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనదారులు స్టాప్ లైన్ ముందు ఆగడం, ఫ్రీ లెఫ్టలను వదిలేయడం, రోడ్లపై క్యారేజ్ వేలను సాఫీగా ఉంచడంలో వాహనదారులలో అవగాహన పెరుగుతుందన్నారు. ఒక వైపు అవగాహన కల్పిస్తునే, మరో వైపు క్రమ శిక్షణ తప్పే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. తమ సిబ్బందికి అవగాహన కల్పించినందుకు సీపీ ఆనంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్ రావు, మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి, ఏడీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ హనుమంత రావు, బాలానగర్ ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి, శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ నాయుడు, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిసిఐ అధ్యక్షుడిగా రోజర్ బిన్నీ

### ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటన

**ముంబై,అక్టోబర్18:** భారత క్రికెట్ నియంత్రణ మండలి బీసీసీఐ 36వ అధ్యక్షుడిగా మాజీ క్రికెటర్ రోజర్ బిన్నీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. మంగళ వారం జరిగిన బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అధ్యక్షుడి పదవికి నామినేషన్ వేసిన ఏకైక వ్యక్తి బిన్నీయే కావడంతో ఎన్నిక లాంఛనమే అయ్యింది. దీంతో 2019 నుంచి బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన సౌరవ్ గంగూలీ స్థానంలో బిన్నీ బాధ్యతలు చేపట్టనున్నాడు. కాగా బీసీసీఐ 91వ వార్షిక సాధారణ సమావేశం ముంబైలో మంగళవారం జరిగింది. బీసీసీఐ సమావేశంలో కీలక నిర్ణయాల విషయానికి వస్తే.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొడుకు జయ్ షా బీసీసీఐ (బీసీసీఐ) సెక్రటరీగా రెండవ దఫా కొనసాగనున్నాడు. మరోవైపు బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా తన పదవిని తిరిగిపొందాడు. ఐపీఎల్ చైర్మన్‌గా అరుణ్ ధుమాల్ పేరు ఖరారైంది. కాగా 67 ఏళ్ల వయసున్న రోజర్ బిన్నీ భారత్ తరపున 27 టెస్ట్ మ్యాచ్‌లు, 72 వన్డేలు ఆడాడు. 1983 వరల్డ్ కప్ జట్టు సభ్యుడిగా రోజర్ బిన్ని టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. కర్ణాటక




స్టేట్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఉంది. అంతేకాకుండా గతంలో బీసీసీఐ సెలక్షన్ కమిటీ సభ్యుడిగా కూడా సేవలు అందించాడు. బీసీసీఐ సర్వసభ్య సమావేశంలో సౌరవ్ గంగూలీ, జైషా, రోజర్ బిన్నీ, అరుణ్ సింగ్ ధుమాల్, రాజీవ్ శుక్లా పాల్గొన్నారు. కాగా సౌరవ్ గంగూలీ ఐపీఎల్ చైర్మన్ పదవిని తిరస్కరించడం తెలిసిందే. రోజర్ బిన్నీ ఎన్నిక ఖరారవ్వడంతో మళ్లీ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ అధ్యక్ష పదవి ఎన్నికల్లో దాదా పోటీ చేసే అవకాశాలున్నాయి. కాగా సౌరవ్‌ను మెంటార్‌గా నియమించుకోవాలని ఢిల్లీ కెపిటల్స్ ఆసక్తిచూపుతోంది. మరోవైపు ఐసీసీ పోస్టులకు నామినేషన్లు గురువారంతో ముగియనున్నాయి. ఐసీసీ పదవి కోసం సర్వసభ్య సమావేశంలో బీసీసీఐ ఎవరిని ఎంపిక చేయలేదు.

# నేడు బీజేపీలోకి "బూర"

(మొదటి పేజీ తరువాయి)

చర్చించుకున్నారని ఆయన ఘాటుగానే విమర్శించారు. ప్రతి నిర్ణయం వెనుక ఎన్నో కారణాలు ఉంటాయి. సుదీర్ఘ కాలంగా జరిగిన సంఘటనలకు ఒక క్లైమాక్స్ ఉంటుంది. అదే ఇది. తెలంగాణ సాధన లక్ష్యం కోసం ఆనాడు కేసీఆర్ పాత రాజకీయ బంధాలను తెంచుకొని, టీడీపీని వదులుకొని కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు.. తాను కూడా ఇప్పుడు తెలంగాణలోని అట్టడుగు వర్గాల ప్రయోజనాల కోసమే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాను. బీజేపీలో చేరాలని డిసైడ్ అయ్యాను. టీఆర్ఎస్‌కు రాజీనామా చేశానని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ సీఎం కేసీఆర్‌కు బూర నర్సయ్యగౌడ్ ఇప్పటికే లేఖ పంపారు. 2009 నుంచి తెలంగాణ ఉద్యమం, పార్టీ ప్రస్థానంపై లేఖలో ప్రస్తవించారు .2019లో ఎంపీగా ఓడిన తర్వాత చాలా అవమానాలు ఎదుర్కొంటున్నానని లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో బూర నర్సయ్య గౌడ్ క్రియాశీలక పాత్ర పోషించారు. 2013 సంవత్సరంలో టీఆర్ఎస్‌లో చేరిన ఆయన.. 2014 లోక్ సభ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. దీంతో గత కొంతకాలంగా పార్టీలో క్రియాశీలకంగా ఉన్నా ..ఆయనను పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో చేసేదేమీ లేక ఆయన బిజెపికి దగ్గరవుతున్నారు.

### ఉపాధి హామీ సీనియర్ మెట్లకు
## పరిహారం చెల్లించాలి

**జనగామ అక్టోబర్ 18(ప్రజామంటలు):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తూ తమ విలువైన సమయాన్ని కోల్పోయిన సీనియర్ మేట్లను



రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని, వారికి తగిన రీతిలో పరిహారం చెల్లించాలని, చదువుకున్న అర్హులైన వారికి వీళ్ళ అసిస్టెంట్లుగా అవకాశాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం డిమాండ్ చేశారు.

## రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్
## మార్పు రాకపోతే జైలు తప్పదు సీఐ సంతోష్

**జనగామ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** రౌడీ షీటర్లు తమ పద్ధతి మార్చుకొని సత్ప్రవర్తన కలిగి ఉండకపోతే జైలు తప్పదని రఘునాథపల్లి రూరల్ సీఐ సంతోష్



హెచ్చరించారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో రఘునాథ్ పల్లి మండలంలోని వివిధ గ్రామాల గల రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ మంచి ప్రవర్తన ఉండి సమాజం కోసం పాటుపడాలని అన్నారు. రౌడీలు పద్ధతి మార్చుకోకపోతే జైలు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం
## కార్మికుడు తూడి భాస్కర్ మృతి

**జనగామ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీమన్నారాయణపురం గ్రామంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కార్మికుడు



తూడి భాస్కర్ అనారోగ్యం మృతి చెందారు. విషయం తెలిసిన కార్మిక సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బొమ్మర్ల యాకయ్య, హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శి జెరిపోతుల బిక్షపతి, జనగామ జిల్లా అధ్యక్షులు వాతల యాదగిరి, కోశాధికారి తూడి అంజయ్య, జిల్లా కార్యదర్శి గోడిశాల ఐలేష్,బద్దింటి బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిల్ల రాజు, మల్లిగారి యాదగిరి, రఘునాథపల్లి మండల అధ్యక్షులు పశుల ఏలియా, ప్రధాన కార్యదర్శి పోకల శ్రీనివాస్, కోశాధికారి కడారి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు చింత మహేందర్, తూడి సంజీవ, తూడి కృష్ణ, తూడి పెద్ద అంజయ్య, తూడి యాదగిరి, జెల్లపెల్లి శ్రీనివాస్, తూడి చిన్న భాస్కర్, గ్రామ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి మద్దతుగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించిన హుజురాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్.

### బతుకమ్మ పూల పండుగలో
# "రవి"ని మింగిన చెరువు

- అనాదలం అయ్యాము - ఆదుకోండి మమ్ము
- ఆరు చేతులతో వేడుకుంటున్న నిరుపేదలు
- (చుక్క గంగారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)

**బుగ్గారం అక్టోబర్ 18 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో సంబరంగా జరుగుతున్న బతుకమ్మ పూల పండుగ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. అత్యంత నిరుపేదరికంలో అల్లాడుతున్న కస్తూరి రవి అనే యువకున్ని ఈ పూల పండుగ చెరువు రూపంలో మింగింది. కుటుంబ పెద్దను కోల్పోయి భార్య, ఇద్దరు చిన్నారులు దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు. తినడానికి తిండి లేక, నిలువడానికి నీడ లేక, కట్టడానికి సరిగా బట్టలు లేక అలమటిస్తున్నారు. ఎవరైనా దాతలు ఆదుకోవాలని ఆముగ్గురు ఆరు చేతులు జోడించి ప్రార్థిస్తున్నారు.

**పూర్తి వివరాల్లోకి వెళితే...**

బుగ్గారం గ్రామానికి చెందిన కస్తూరి రవి కడు నిరుపేద కుటుంబంలో జన్మించారు. చిన్న తనంలోనే తల్లిని కోల్పోయాడు. తండ్రి కస్తూరి నర్సయ్య కూలి పని చేస్తే కూడా పొట్ట గడవని పరిస్థితి. కస్తూరి రవి చిన్నప్పటి నుండి చదువు సంధ్యలు మాని కూలి పని చేసి బ్రతికేది. పేదరికంలోనే పెండ్లి చేసుకోగా ఒక కొడుకు, ఒక బిడ్డ జన్మించారు. ఉండడానికి ఇల్లు లేదు. పండడానికి మంచం లేదు. తినడానికి సరిగా తిండి లేదు. భార్యాపిల్లలతో సహా పస్తులతో కాలం గడుపుతున్నారు. చిన్నప్పటి నుండి ఎదుర్కొంటున్న పేదరిక సమస్యల వలన మద్యం త్రాగుడుకు కూడా బానిసయ్యాడు. ఈ సమస్యలతో భార్యాపిల్లల పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఈ నెల అనగా 2022 అక్టోబర్ 2న బతుకమ్మ పండుగ పూల కోసం వెళ్ళాడు. బుగ్గారం గ్రామ శివారులో గల బోయినికుంట చెరువులో తామర పూలు తెంపబోయి ప్రమాదవశాత్తు చెరువులో మృతి చెందారు. అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక దాతల సహకారం తో కస్తూరి రవి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఉండడానికి ఇల్లు లేక పోవడంతో పద్మశాలి కుల సంఘానికి చెందిన రేకుల షెడ్డె వారికి దిక్కయ్యింది. దాతలు, గ్రామస్తులు అందిస్తున్న సాయంతోనే పూట గడుపుతున్నారు. అత్యంత నిరుపేదరికంలో భర్తను కోల్పోయి భార్య, తండ్రిని కోల్పోయిన కొడుకు - బిడ్డలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆ చిన్నారుల చదువులు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. రవి భార్య కూడా అనారోగ్య సమస్యలతో అతిగా కష్టపడే పరిస్థితి లేదు. ఆపైన కస్తూరి రవి మరణించడంతో ఆమె మానసికంగా ఎంతో



కుమిలిపోతున్నది. ఇక ఆ చిన్నారుల బాధలు, వారి క్షోభ, వారి పరిస్థితులు వర్ణనాతీతం. ఎవరయినా దాతలు పెద్ద మనస్సుతో ఆలోచించి తోచిన ఆర్థిక సాయం చేసి మమ్ము ఆదుకోవాలని పేదరిక బాధిత కుటుంబీకులు, బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామస్థులు ప్రార్థిస్తున్నారు. ధన రూపంలో గాని, వస్తు రూపంలో గాని తోచిన సాయం అందజేసి వారిని ఆదుకొని, వారి జీవితాలలో వెలుగులు నింపాలని వారు కోరుతున్నారు.

**దాతలు విరాళాలు, ఆర్థిక సహకారం పంపడానికి**
**కస్తూరి లక్ష్మి - భర్త (రవి),**
**గూగుల్ పే , ఫోన్ పే పేటిఎం, 8008002010**
**అకౌంట్ నంబర్ .:- 135410100048539**
**ఐఎఫ్ఎస్సి కోడ్, యూబీఐఎన్ 0813541 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ధర్మపురి బ్రాంచ్.**
**వివరాలకు కస్తూరి లక్ష్మి భర్త : రవి. సెల్ నం: 9704600842 ను సంప్రదించగలరు.**

# సర్పంచ్ ఆత్మహత్య ప్రభుత్వానిదే బాధ్యత

- కుటుంబానికి రూ. కోటి ఏక్స్ గ్రేషియా చెల్లించాలి
- జిల్లా పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షురాలు శోభారాణి డిమాండ్

**జగిత్యాల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్ గ్రామ సర్పంచ్ సంతోష్ ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని జగిత్యాల జిల్లా పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షురాలు, పెగడపల్లి మండలం బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి డిమాండ్ చేశారు. సర్పంచ్ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. మంగళవారం శోభారాణి విలేకరులతో మాట్లాడుతూ.... గ్రామాల్లో సర్పంచ్ లు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే



సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో బిల్లులు రాక, అప్పుల వేధింపులు భరించలేక మనస్తాపానికి గురై సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. సీ.ఎం. చేసిన అప్పులకు గ్రామ సర్పంచ్ లు బలి కావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, ఇందుకేనా ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నదని ఆరోపిస్తూ బంగారు తెలంగాణ కాదు అందరికి బతుకుదెరువు నిచ్చే తెలంగాణ కావాలన్నారు. నీళ్ళ, నిధులు, నియామకాలు లేకపోగా గ్రామాలకు వచ్చే నిధులు ఇవ్వక ప్రభుత్వాలు అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని శోభారాణి ఆరోపించారు. గ్రామాలకు నెల నెల నిధులు విడుదల చేయాలని ఆమే ప్రభుత్వాలను హెచ్చరించారు. ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్ సంతోష్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పిల్లల చదువు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శోభారాణి ప్రభుత్వాన్ని కోరారు.

# ఏసీబీ వలలో సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్

- 50 వేల డిమాండ్-30 వేలకు ఒప్పందం
- రెడ్ హాండెడ్ గా పట్టుకున్న ఎసిబి

**సిరిసిల్ల / జగిత్యాల ప్రజామంటలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ డిఎస్పీ భద్రయ్య నేతృత్వం లో దాడులు నిర్వహించగా లంచగొండి అధికారి రెడ్ హాండెడ్ గా చిక్కాడు. మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు బాధితుని పిర్యాదు మేరకు పకడ్బందీ ప్రణాళిక తో దాడులు చేశారు. సదరు మున్సిపల్ కమిషనర్ రూ. 30 వేలు లంచం తీసుకుంటూ ఉండగా వలపన్ని పట్టుకున్నారు. 50 వేల రూపాయల డిమాండ్ చేయగా రూ. 30,000/- కు ఒప్పందం కుదిరినట్టు సమాచారం. కూరగాయల మార్కెట్ రూ. 2.71 కోట్లు, డంపింగ్ యార్డ్ రూ. 1.24 కోట్లతో ఓ కాంట్రాక్టర్ నిర్మాణ పనులను చేస్తున్నారు. కాంట్రాక్ట్ అగ్రిమెంట్ ప్రకారం పనులు పూర్తి కాలేదు. ఇట్టి పనులకు రెండు సార్లు కాంట్రాక్టర్ బిల్లు పొందాడు. మిగిలిపోయిన నిర్మాణ పనులు చేయుటకు స్థానిక మున్సిపల్ కమిషనర్ అనుమతి ఇవ్వాల్సి ఉంది. ఈ అంశంపై ఏప్రిల్ 4న కమిషనర్ కు కాంట్రాక్టర్ వినతి పత్రం ఇచ్చారు. తిరిగి ఈ నెల 4న మరో వినతిపత్రం ఇచ్చారు. కమిషనర్ అట్టి పనులు చేయుటకు ససేమిరా అంగీకరించలేదు. మీ కాంట్రాక్ట్ చేస్తున్న పనులు పర్యవేక్షించే సూపర్వైజర్ సత్యం ను సంప్రదించండి అంటూ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ దశలో కాంట్రాక్టర్ అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేశాడు. కోనరావుపేట్ కు చెందిన సూపర్వైజర్ సత్యం (కాంట్రాక్టర్ బంధువు) పనులు పొడిగించుటకు మరోసారి కమిషనర్ ను సంప్రదించాడు. కమిషనర్ అనుమతి ఇవ్వడానికి రూ. 50,000/- డిమాండ్ చేసినట్టు ఏసీబీ అధికారులు వివరించారు. కమిషనర్ ను ప్రాధేయపడగా రూ. 30,000/- లకు ఒప్పందం కుదిరింది. మంగళవారం వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ డి.ఎస్.పి.





భద్రయ్య తన బృందంతో మెరుపు దాడి చేసి రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. కమిషనర్ చేతికి రసాయన పరీక్షలు నిర్వహించి నిర్ధారణ చేసుకుని అరెస్టు చేసి ఎసిబి జైలుకు తరలించారు. సంబంధిత రికార్డులను స్వాధీన పరుచుకుని పరిశీలిస్తున్నట్టు తెలిసింది.

ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనయుడు డాక్టర్ సంజయ్ జన్మదిన వేడుకల సందర్భంగా వర్షకొండ గ్రామంలో మిఠాయి పంపిణీ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమకొండ చిన్న రాజన్న





డా. కల్వకుంట్ల సంజయ్ పుట్టినరోజు సందర్భంగా నివేదిత వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మల్లాపూర్ మండలం గుండంపల్లి టీఆరెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ. పాల్గొన్న సర్పంచు దనరేకుల మల్లు సంతోష్ యాదవ్, గ్రామ శాఖ అద్యక్షుడు జైపాల్ రెడ్డి, శంకర్, నర్సయ్య, రాజం, మురళి, సాయిలు మరియు రేగుంట మాజీ ఉప సర్పంచు చిలివేరి రాము

### ఈనెల 23న భవన నిర్మాణ కార్మిక సంఘం
## జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**జనగామ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని మంగళవారం స్థానిక అల్యూమినియం కార్మిక ఆఫీసు దగ్గర ఈనెల



23న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్యూమినియం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి బ్లెస్సింగ్ టెన్ మాట్లాడుతూ.... ఈనెల 23న పూసల భవన్ లో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ జిల్లా 2 వ. మహా సభను జయప్రదం చేయాలని జిల్లా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి. కుమార్, ఆర్. ప్రవీణ్, ఏం. సాయిబాబు, డి. మహేందర్, వై. సాయి, జి. పవన్ తదితరులు పాల్గొన్నారు.

### తపస్ కొడిమ్యాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా
## హరికృష్ణ, ఆదిరెడ్డి ఎన్నిక

**కొడిమ్యాల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు గా ముమ్మాడి హరికృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గా ఏనుగు ఆదిరెడ్డి






లను మండల విద్యావనరుల కేంద్రం కొడిమ్యాల లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గుడి భూపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎర్రోజు మొహ నాచారి, ప్రణిత,వంగ%శీ% పెల్లి పద్మ, కార్యదర్శులుగా మంచాల జగన్, చొప్పదండి లావణ్య, కోశాధికారిగా కొండూరి సతీష్, ప్రచార కార్యదర్శిగా సి.హెచ్. రాము, మహిళా ప్రముఖ్ గా పర్లపెల్లి మంజుల, కార్యవర్గ సభ్యులుగా గాదె వెంకటేశ్వర్లు, తాడూరి వసంత,జిల్లా కౌన్సిలర్ లుగా వీరమల్ల వెంకట రమణ రావు, నాంపెల్లి మల్లేశం, గోనెపెల్లి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి గోనెపెల్లి శ్రీనివాస్ వ్యవహరించారు.

## బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు**

**జగిత్యాల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** బీజేపీని గడప గడపకు చేర్చే బాధ్యత యువతపై ఉందని మండల బాధ్యతలను చేపట్టిన శ్రీధర్ ఆ దిశగా బీజేపీ బలోపేతానికి కృషిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణ రావు సూచించారు. గురువారం బుగ్గారము మండల బిజెపి పార్టీ అద్యక్షులుగా మేడవేణి శ్రీధర్ నియామకమైన



తర్వాత పైడిపెల్లి సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పైడిపెల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ రానున్నది బిజెపి ప్రభుత్వమేనని ఇకనుంచి ప్రతి ఒక్కరు బిజెపి బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని సూచించారు. గడప గడపకు చేర్చాల్లన్న సంకల్పంతో పనిచేయాలని సూచించినట్లు శ్రీధర్ పేర్కొన్నారు. శ్రీధర్ వెంట స్వచ్ఛ భారత్ రాష్ట్ర కన్వీనర్ మంచే రాజేష్, గొండ వెంకటేష్, చిపిరిచెట్టి మధు, పంచిత లక్ష్మణ్, కనుగుంట్ల సంతోష్, పంచిత రంజిత్, పల్లికొండ అనిల్, అమర్ సింగ్, బత్తిని వెంకటేష్, దావనందుల లచ్చన్న, వడకపురం సతన్న, పంచిత మల్లేష్, బత్తిని తిరుపతి, కొండ రంజిత్ లు ఉన్నారు.

# సామాజిక న్యాయం పక్కదారి!

సామాజిక న్యాయం అన్నది నేతిబీరకాయలో నెయ్యి చందంగా మారింది. ఎంతమంది పాలకులు మారినా ఇంకా దళితజనోద్ధరణ, బిసిల ఉద్ధరణ, ఎస్టీల సంక్షేమం గురించే మాట్లాడుతున్నారు. ఇలా మన దేశంలో ఎన్నాళ్లు పోరాడాలన్నది తెలుసుకోవాలి. ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నా వారి జీవితాల్లో మాత్రం వెలుగులు నిండడం లేదు. సామాజిక న్యాయం అంటే సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీ లు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం. అంటరానితనం, కుల వివక్ష అంతం కావాలి. కానీ రాజకీయ నేతలు కావాలనే దానిని పెంచి పోషిస్తున్నారు. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' రూపొందడం విధానాల మార్పు ద్వారానే సాధ్యం. దళితులపై నేరాల విషయంలో, ఆరోగ్య ఇండెక్స్‌లో, మహిళలపై నేరాల్లో దేశంలో గిరిజనులు కేంద్రీకరించివున్న 30మండలాల్లో సగం ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి.

మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడంలేదు. వారి కష్ట ఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికులకు కనీసవేతనం 18 వేలు చెల్లించడంతోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలు రైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందిం చింది. యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడమీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పాయ్ ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తోపాటు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 2014లో హామీనిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. దానిని ఎత్తేస్తామన్న జగన్ సర్కార్ మూడేళ్లయినా దానిని పట్టించుకోవడం లేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమే గాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై



ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుంది. సంపన్నుల కొమ్ముకాసే చర్యలవల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి. అది ప్రత్యామ్నాయ రాజకీయ విధానాల ద్వారానే సాధ్యం. ఇకపోతే దేశంలో పేదరికం మన ముందు ఒక రాక్షసిలా దూసుకుని వస్తోంది. దాన్ని ఎదుర్కోవడం అన్నది పక్కనపెట్టారు. 20 కోట్ల మంది పేదలు ఇంకా దారిద్ర్య రేఖకు దిగువన వుండడం విషాదకరం. దేశంలోని ఒక శాతం సంపన్నుల వద్ద 20 శాతం జాతీయ సంపద ఒకవైపు కేంద్రీకరించబడుతుంటే, మరోవైపు 50 శాతం జనాభా వద్ద కేవలం 13 శాతం సంపద మాత్రమే వుంది.

'కార్మిక శక్తి సర్వే ప్రకారం దేశంలో నిరుద్యోగం 7.6 శాతం వున్నది'.

ఇలా ఇంకా ఎన్నో సమస్యలు మన కళ్లముందు కదలాడుతున్నాయి. ఒకదానికొకటి పెనవేసుకున్నట్లుగా రూపాయి విలువ రోజురోజుకు దిగజారడం, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుండడం, అన్ని రకాల వస్తుసేవలపై జిఎస్టీ పన్నుల భారాలు, కరిగిపోతున్న మధ్యతరగతి ఆశలు, పెరుగుతున్న నిరుద్యోగం దేశాన్ని చుట్టుముట్టాయి. వీటిని నివారించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. నోట్ల రద్దు, కరోనా మహమ్మారిని ఎదుర్కోవడంలో పాలనా వైఫల్యం స్వాతంత్ర్యానంతర విషాద ఘట్టాలుగా కళ్లకు కనిపిస్తున్నాయి. వ్యవసాయాన్ని కార్పొరేటు కంపెనీలకు అప్పగించేందుకు మూడు నల్లచట్టాలు, దేశ రక్షణ లాంటి ముఖ్యమైన రంగాల్లోకి ప్రైవేటు సంస్థలను అనుమతించడం కోసం 'అగ్నిపథ్' ప్రవేశపెట్టడం, దేశ ఆర్థికవ్యవస్థకు మూల స్తంభాలుగా వున్న ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థల ప్రైవేటీకరణ, దేశ భద్రతతో కూడిన సమాచార వ్యవస్థ బిఎస్ఎన్ఎల్, చౌకగా ప్రజలకు అందుబాటులో వున్న రైల్వేల అమ్మకం పెద్దఎత్తున సాగుతున్నది. వీటన్నింటి వెనుక కార్పోరేట్ కుట్రలు దాగి ఉన్నాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ సహజ లక్షణం ఆర్థిక అసమానతలను పెంచడం. అయితే సరళీకరణ ఆర్థిక విధానాలు అత్యంత వేగంగా అమలు చేస్తున్న నేటి బిజెపి పాలనలో సంపద కేంద్రీకరణ పెరిగి, అసమానతలు తీవ్రమవుతున్నా యి. ఒకే పన్ను అంటూ ఆర్భాటంగా చేసుకున్న ప్రచారం అంతిమంగా ప్రజలపై అదనపు భారాలు వేయడానికి, రాష్ట్రాల ఆర్థిక స్థితిని దిగజార్చి కేంద్రంపై ఆధారపడడానికి దారి తీసింది. గతంలో ఎన్నడూ లేనంతగా హోల్‌సేల్ ధరలు 15.8 శాతం పెరిగాయి. ఆయిల్ ధరలు 40.63 శాతం,ఆహార పదార్థాలు 14.4 శాతం పెరిగాయి. ఇదే సమయంలో దేశ చరిత్రలో రికార్డు స్థాయిలో నెలకు రూ. 1.48 లక్షల కోట్లు పన్నుల రూపం లో కేంద్రం వసూళ్లు చేసుకుంది. గత సంవత్సరం కంటే 28 శాతం అధికంగా వసూలు చేసుకున్నారు. పెట్రోల్, డీజల్ ధరల భారం దీనికి అదనం. మరోవైపు నిరుద్యోగాన్ని అదపు చేయాలనే కనీస ప్రయత్నం కూడా కేంద్ర పాలకులకు లేదు. 20 నుండి 24 సంవత్సరాల మధ్య వయసులో వున్న వారిలో 42 శాతం మంది నిరుద్యోగులుగా వుండగా, 20 నుండి 29 సంవత్సరాల మధ్య వున్న వారిలో 80 శాతం మంది పాక్షిక, లేదా పూర్తి స్థాయి నిరుద్యోగులుగా వున్నారు. ఉన్నత చదువులు చదివిన 3 కోట్ల మంది యువత ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. ద్రవ్య చరిత్రలో ఎన్నడూ లేనంతగా రూపాయి విలువ పడిపోయింది.

ఈ సమస్యల ముందు ఇక సామాజికన్యాయం, దీన జనోద్ధరణ తదితర అంశాలు పక్కకుపోయాయి. సమస్యలు పరిష్కరించాలన్న చిత్తశుద్ధి ప్రస్తుత పాలకుల్లో కానరావడం లేదు. అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్న నేతలను దూరం పెట్టనంతవరకు భవిష్యత్తు మరింత భారం కాగలదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## జడ్జిమెంట్

బ్యాంకు మేనేజర్ వేణుగోపాల్ తన ముందున్న ఫైల్స్ తో కుస్తీపడుతూ సీరియస్ గా పనిచేసుకుంటున్నాడు . ఇంతలో కేబిన్ డోర్ పై మూడు సార్లు తట్టి లోనికి వచ్చాడు అటెండర్ .తలెత్తి చూశాడు వేణుగోపాల్ .

"సార్! మీ స్నేహితుడు సూర్యనారాయణగారట! మిమ్మల్ని కలవడానికి వచ్చారు ! పంపించమంటారా సార్? "

"ఆ ! ఆ ! వెంటనే పంపించు !!

అటెండర్ బయటికెళ్లిన కొంచెంసేపటికి లోపలికొచ్చిన సూర్యనారాయణను చూసిన వేణుగోపాల్ ఆప్యాయతగా కౌగలించుకుని ,

"ఎన్ని రోజులైందిరా నిన్ను చూసి ! అమ్మాయి , పిల్లలు ఎలావున్నారు ?" అభిమానంగా అడిగాడు.

"భగవంతుడి దయవల్ల అందరం బాగానే వున్నాంరా ! మీరంతా ఎలా వున్నారు ?" అంతే అభిమానంగా అడిగాడు సూర్యనారాయణ.

"మేమంతా బాగానే వున్నాంరా ! (కాసేపాగి) ఏంటి ఏమైనా పనిమీద వచ్చావా ?".

"అవునురా ...ఓ పనిమీదే వచ్చాను !"

"పనేంటో చెప్పు ! నేను చేయగలిగిందంతా చేస్తాను !"






" నీమీద నాకు ఆ నమ్మకం ఉందిరా ! అందుకే నీదగ్గరికొచ్చాను !"

"సరే ! విషయమేంటోచెప్పు!"

" మా పెద్దోడు నీకు గుర్తుండే ఉంటాడనుకుంటా ..రవీంద్ర ! వాడిప్పుడు డిగ్రీ పాసై ఈమధ్యనే వ్రాసిన బ్యాంకు పరీక్షలో నెగ్గాడు! అది మీ బ్యాంకే ! రేపే ఇంటర్వ్యూ!

ఇప్పుడు వాడికి ఆ ఉద్యోగం రావడం మా కుటుంబానికి అత్యంత అవసరం! నీకు తెలుసు! నేనొక చిరుద్యోగిని! చాలీ చాలని జీతంతో జీవనంసాగిస్తూ ఉన్నంతలోనే కొంత పొదుపుచేసుకుంటూ ఇద్దరు పిల్లల్ని చదివిస్తూ వచ్చాను . ఇప్పుడు మాపెద్దోడికి ఈ ఉద్యోగం వస్తే ఆర్థికంగా మాకు చేదోడువాదోడుగా ఉంటాడనే ఓ ఆశ !

మావాడికి ఆ ఉద్యోగం వచ్చే విషయంలో నీ సహాయంకోసం ఇప్పుడు నీ దగ్గరికొచ్చాను ! " అంటూ తన రాక ఉదేశ్యం వివరించాడు సూర్యనారాయణ .

"తప్పకుండా మీవాడికి ఈ ఉద్యోగం వచ్చేట్లు చూద్దాం ! పైగా మా బ్యాంకే కాబట్టి , నేను చేయబోయే. ప్రయత్నం వృధా పోదనిపిస్తుంది !"నమ్మకంతో చెప్పాడు వేణుగోపాల్.

"అయితే నీకో విషయం ఈ సందర్భంగా చెప్పక తప్పదు . మావాడు చూడ్డానికి ఓ పదోతరగతి చదివే విద్యార్థిలాగా ఉంటాడు . ఉద్యోగం ఇవ్వడానికి మీపై వాళ్ళు కొంచెం వెనకాడవొచ్చు . కానీ , తెలివితేటల్లో , అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పడంలో వాడు ఎవరికీ తీసిపోడు . వాడు ఇంటర్మీడియట్ చదువుతూ డిగ్రీ చదివేవారికి ట్యూషన్స్ చెప్పేవాడు తెలుసా !"ఒకింత గర్వంగా చెప్పాడు సూర్యనారాయణ .

"చెప్పావుగా ! ఇక అదంతా నేను చూసుకుంటాను ! నువ్వు నిచ్చింతగావుండు ! " అత్యంత విశ్వాసంగా చెప్పాడు వేణుగోపాల్.

వెంటనే హెడ్డాఫీసుకి ఫోన్చేసి , హెచ్ . ఆర్ . డిపార్టుమెంటుతో మాట్లాడి రేపు జరగబోయే ఇంటర్వ్యూ బోర్డులో ఎవరెవరుంటారో కనుక్కున్నాడు వేణుగోపాల్ .

అదృష్టవశాత్తు తను రీజినల్ ఆఫీసులో గుమస్తాగా పని చేసేటప్పుడు రీజినల్ మేనేజర్‌గా పనిచేసి తదుపరి పదోన్నతులు పొంది ఇప్పుడు జనరల్ మేనేజర్ గా ఉన్న ఆనందరావు గారు కూడా రేపటి ఇంటర్వ్యూ బోర్డులో వున్నారని తెలుసుకున్నాడు. తక్షణమే ఆనందరావు గారికి ఫోన్ చేసి సాయంత్రం ఐదింటికి కలిసేందుకు అప్పాయింట్మెంట్ తీసుకున్నాడు వేణుగోపాల్ .

అనుకున్న టైంకి ఆనందరావు గారిని కలిశాడు వేణుగోపాల్ .

"హౌ అర్ యూ వేణుగోపాల్ !"

"ఫైన్ సార్!"

"హౌ ఈస్ యువర్ బ్రాంచ్ !"

"వెరీ ఫైన్ సార్!"

"ఆ ! టెల్ మి ! వాట్ కెన్ ఐ డు ఫర్ యు !"

" సార్ ! రేపు జరగబోయే ఇంటర్వ్యూకి నాకు చాలా ముఖ్యమైన స్నేహితుడి కొడుకు ...రవీంద్ర ...కూడా వస్తున్నాడు సార్ ! దయచేసి ఆ కుర్రాడు సెలెక్ట్ అయ్యేట్లు చూడాలి సార్ !"

" నువ్వుచెప్తున్నావుగా ! చేసేద్దాం ! నో ప్రాబ్లెమ్ !!"

"వద్దు సార్ ! నేను చెప్తున్నానని మాత్రం చేయొద్దు సార్ !"

"అదేంటి ? ఎందుకలా?"ఆశ్చర్యంగా అడిగారు ఆనందరావు గారు .

"అంటే నా ఉద్దేశ్యం , నేను చెప్తున్నానని సెలెక్ట్ చేయొద్దు సార్ ! మిగతావారికిమల్లే మావాడిని ప్రశ్నలను అడగండి ! అవసరమనుకుంటే కాస్త గట్టిగానే అడగండి సార్ ! ఏం పరవాలేదు ! అన్నివిధాలా సెలెక్ట్ చేసేందుకు అర్హుడనిపిస్తేనే చేయండి సార్ !"

" ఓ ! వెరీ ఇంటరెస్టింగ్ ! ఒకే ! నువ్వుచెప్పినట్లే చేద్దాం వేణుగోపాల్ !"

" కానీ ఒక్క విషయం సార్ !"

"ఏంటది !"

" మా వాడు చూడ్డానికి ఒక పదోతరగతి విద్యార్థిలా ఉంటాడు ! చూడగానే ఉద్యోగానికి సరిపోడనిపించవచ్చు ! అందుకే, మీరు. పెద్దమనసుచేసుకుని వాడికున్న ఇతరత్రా అర్హతలను. క్షుణ్ణంగా పరిశీలించినపిమ్మట , వాటిని కూడా పరిగణలోనికి తీసుకొని తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నాను !"

"గుడ్ ! ఇప్పుడు నాకు విషయం పూర్తిగా అర్ధమైంది వేణుగోపాల్ ! రేపు ఇంటర్వ్యూలో అంతా నువ్వు చెప్పినట్లే జరుగుతుంది "

"థ్యాంక్ యూ వెరీ మచ్ ఫర్ యువర్ అండర్ స్టాండింగ్ సార్ ! ఇక నేను వెళ్ళొస్తాను సార్ !" లేచినిల్చున్నాడు వేణుగోపాల్ .

"ఇట్స్ ఆల్ రైట్ ! విల్ మీట్ అగైన్ !" చెప్పారు ఆనందరావు గారు .

***

ఆ రోజు ఇంటర్వ్యూ జరిగింది ..

రాత్రి ఎనిమిది గంటలకు ఆనందరావు గారు వేణుగోపాల్ కు ఫోన్ చేశారు .

"హలో వేణుగోపాల్ ! నీకో గుడ్ న్యూస్ !!"

"ఏంటా న్యూస్ సార్ !" ఆసక్తిగా అడిగాడు వేణుగోపాల్ .

"మీ వాడు ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయ్యాడు వేణుగోపాల్ !"

"అవునాసార్ ! అంతా మీ దయే సార్ !"

"అదేంలేదు వేణుగోపాల్ ! నువ్వుచెప్పినట్లు మీవాడు నిజంగా ఘటికుడే ! అంతకు మించి మంచి తెలివైనవాడు ! చాలా చురుకైనవాడు ! ఆ అబ్బాయికి నేను , నాతోటి ఇంటర్వ్యూ కమిటీ మెంబర్లు , అందరం అత్యంత క్లిష్టమైన ప్రశ్నలను సంధించాము ! ఏమాత్రం తడుముకోకుండా మేమడిగిన అన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాడు ! వెరీ గుడ్ ఆటిట్యూడ్ ! హి ఈస్ రియల్లీ ఎ జెమ్ !

నువ్వు ముందుగా చెప్పడం చాలా మంచిదైంది వేణుగోపాల్ ! లేకపోతే అర్హతలన్నీ ఉన్న ఒక అబ్బాయికి అన్యాయం జరిగివుండేదేమో ! " నిజాయితీగా చెప్పారు ఆనందరావు గారు .

"ఏదిఏమైనా నామాటలను విశ్వసించి మా వాడిని చక్కగా ఇంటర్వ్యూ చేసి సెలెక్ట్ చేసినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలండి !" కృతజ్ఞతా పూర్వకంగా అన్నాడు వేణుగోపాల్ .

"పరవాలేదు వేణుగోపాల్ ! ఇక్కడ నాకో విషయం గుర్తుకొస్తుంది !! డోంట్ జడ్జి ది బుక్ బై కవర్ !!

అన్నారు మహానుభావులు !! అది మీవాడి విషయంలో అక్షరాలా నిజమైంది !! " ఆవేశంగా చెప్పారు ఆనందరావు గారు .

"అవునండి !.. మరి ,..

ఇక నేను ఉంటాను సార్ ! ఒన్స్ అగైన్ థాంక్ యూ సో మచ్ సార్ !" అంటూ ఫోన్ కట్ చేసి , మరు క్షణమే మిత్రుడు సూర్యనారాయణకు ఫోన్ చేసి శుభవార్తను చెప్పాడు వేణుగోపాల్ .

***

విసుగు, విరామం లేకుండా కాలచక్రం ముందుకు పరిగెడుతూనే వుంది. ప్రస్తుతం ,

రవీంద్ర ఆ బ్యాంకఓలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ , అందరి మన్ననలను పొందుతూ , మంచి పేరు కూడా సంపాదించాడు.

– తోట సాంబశివరావు

## అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

### అక్టోబర్ 19... పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష ప్రారంభించిన దినం

అక్టోబర్ 19, 1952లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర డిమాండ్‌తో పొట్టి శ్రీరాములు మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన దినం. 50రోజుల నిరహార దీక్ష తరువాత, మద్రాసును వదులుకొంటే ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం సాధ్యపడుతుందని ప్రధాని నెహ్రూ ప్రకటించినా, పొట్టి శ్రీరాములు అందుకు అంగీకరించ కుండా తన నిరాహార దీక్షను కొనసాగించి డిసెంబర్ 15వ తేదీన ఆత్మార్పణ చేసుకొన్న నేపథ్యం.

అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరుతున్నది.



మద్రాసు ప్రెసిడెన్సీలో 40 శాతం జనసంఖ్య, 58 శాతం రాష్ట్ర విస్తీర్ణం తెలుగు వారిదే. రాష్ట్ర రాజకీయాలలో తమకు పలుకుబడి లేదని, తమిళుల చేత అవహేళనకు గురౌతున్నామన్న భావన తెలుగు వారిలో మెదలైంది. 1911 లో ఆనాటి వార్తా పత్రికల వ్యాసాల ద్వారా, సంపాదకీయం ద్వారా తెలుగు ప్రజలలో ప్రత్యేక రాష్ట్ర వాంఛ మొదలైంది. 1911 చివరి నాటికి ప్రత్యేక రాష్ట్ర చర్చ ఊపందుకుంది. తెలుగు మాట్లాడే ప్రజలందరూ ఒకే రాష్ట్రంగా ఏర్పడాలనే అభిప్రాయాలు ఆంధ్రరాష్ట్ర ఉద్యమం ప్రారంభమైనప్పటి నుండి వినబడు తుండేది. హైదరాబాద్ సంస్థానం విమోచన తర్వాత సమైక్య తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు అవకాశాలు పెరిగాయి. 1949 లో అయ్యదేవర కాళేశ్వరరావు విశాలాంధ్ర మహాసభ ఏర్పాటు చేశారు. 1951 లో కూడా కాంగ్రెస్ అఖిల భారత సమావేశాలలో ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు విశాలాంధ్ర విషయాన్ని ప్రస్తావించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు.

ఈ నేపథ్యంలోనే శ్రీరాములు లక్ష్య సాధన కోసం ఆమరణ దీక్ష ప్రారంభించాలని నిర్ణయించారు. "మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది".

తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. "ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు" అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. "మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు" అని పేర్కొన్నారు.

1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. "మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి" అని పేర్కొన్నారు. దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు. "ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది."

ఆయనదీక్షను చేపట్టాక...విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు.

1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం.

2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం.

ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. "ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు". ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు.

మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



–ఆర్కె సంగనభట్ల
9440595494

## ఉమ్మడి జిల్లాలో వర్షాలకు దెబ్బతిన్నపంటలు

### తడిసిన ధాన్యంతో రైతుల దిగాలు

**మెదక్,అక్టోబరు18:** ఇటీవలి వర్షాలతో సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అన్న దాతలు ఆగమయ్యారు. పంటలు చేతికొచ్చే దశలో వరుణుడు ముంచడంతో లబదిబోమంటున్నారు. మంజీర నది ఉప్పొంగగా నారింజ, హల్దీ వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాల వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ముఖ్యంగా వరి, సోయా, పత్తి పంటలు నీట మునిగి దెబ్బతిన్నాయి. ఈ వర్షాలకు సంగారెడ్డి జిల్లాలో కోతకు సిద్ధంగా ఉన్న సుమారు ఐదు వేల ఎకరాల్లో సోయాబీన్ పంటకు నష్టం వాటిల్లింది. అలాగే వరి, పత్తి పంటలు వేలాది ఎకరాల్లో నీట మునిగాయి. నారింజ వాగు పరీవాహక ప్రాంతంలో వరద నీరు ప్రవహిస్తుండడంతో సుమారు మూడు వేల ఎకరాల్లో పత్తి, సోయా, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. ఈ వర్షాల వల్ల మొగుడంపల్లి మండలంలో సుమారు రెండు వేల ఎకరాల్లో కంది పంట చేతికి రాకుండాపోయింది. హత్నూర మండలం గుండ్లమచ్నూర్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వందల ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. రాయికోడ్ మండలంలో ఈ వర్షాలకు పత్తి కాయలు కుళ్లిపోతున్నాయి. మెదక్ జిల్లాల్లోని పలు గ్రామాల్లో చెరువులు, కుంటల్లోకి నిండుగా వర్షపు నీరు చేరింది. చాలా గ్రామాల్లోనూ అలుగులు పారాయి. దీంతో వరి, మొక్కజొన్న, పత్తి చేలు నీట మునిగాయి. పంటలు కోతకు వచ్చిన సమయంలోనూ ఎడతెరిపి లేని వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పంట కోసే మిషన్లు పొలాల్లోకి రావడం కష్టంగా మారింది. ఏడుపాయలలో మంజీర వరద పెరిగిన కారణంగా ఏడుపాయల ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని విడుదల చేస్తుండడంతో ఘణాపురం ఆనకట్టకు భారీ వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో ఆలయ మండపంలో నుంచి నీటి వరద ప్రవహిస్తుంది. దుర్గామాత ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఉంచి భక్తులకు అమ్మవారి దర్శనభాగ్యాన్ని కల్పిస్తున్నారు. భక్తులు లోతట్టు ప్రాంతాల వైపు వెళ్లకుండా పోలీసులు, ఆలయ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. తూప్రాన్ మండలంలో భారీగా వర్షం కురియడంతో హల్దీవాగు, పిల్లవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ధాన్యం తెచ్చి మెదక్ మార్కెట్ యార్డులో ఆరబోశామని రైతులు తెలిపారు. ధాన్యం మొత్తం తడిసిపోయిందని వాపోతున్నారు. ఎప్పుడూ ఎండ కొడుతుందో, ఎప్పుడూ వాన పడుతుందో తెలియడం లేదని అన్నారు. పంట చేతికి రావడంతో వరి కోతలు పూర్తి చేసి మెదక్ మార్కెట్ యార్డుకు తీసుకొచ్చారు. అయితే కొనుగోళ్లు మొదలు పెట్టకపోవడంతో ధాన్యం కుప్పల దగ్గర పడిగాపులు కాస్తున్నారు. ధాన్యాన్ని కాపాడుకునేందుకు మార్కెట్ అధికారులు కనీసం టార్పలిన్లను కూడా ఇవ్వడం లేదని వాపోయారు.

# గుర్తుల కేటాయింపులో బిజెపి కుట్రలు

**డబ్బును నమ్ముకుని ఓట్లు కొంటున్న నేతలు**

**మండిపడ్డ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**నల్గొండ,అక్టోబరు18(ప్రజామంటలు):** బీజేపీ కావాలనే కుట్రతో కారును పోలిన గుర్తులను కేటాయించిందని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... కారును పోలిన గుర్తులతో టీఆర్ఎస్ పార్టీకి ఇబ్బంది ఉన్నా



ఓటర్లను చైతన్యం చేస్తామన్నారు. ప్రధాని మోదీ నుంచి అభ్యర్థి వరకు బీజేపీ నాయకులు అంతా అసత్య ప్రచారమే చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి కేవలం డబ్బుతో ఓట్లను ప్రలోభాలకు గురి చేసేలా ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బీజేపీ రాష్ట్రాల్లోనే అమలు కావడం లేదని కొప్పుల ఈశ్వర్ అన్నారు. మునుగోడు ఉపఎన్నికలో బీజేపీ కేవలం డబ్బు ఖర్చు పెట్టి గెలవాలని చూస్తోందని ఎమ్మెల్సీ టి. భాను ప్రసాద్ ఆరోపించారు. మునుగోడు ప్రజలు చైతన్యవంతులన్న ఆయన... బీజేపీకి బుద్ధి చెబుతారన్నారు. బీజేపీ జోకుడు గాళ్ళు, పేకుడు గాళ్ళని.. తుపాకీ రాముళ్ల మాటలకు ప్రజలు లొంగరని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఉపఎన్నికలో కారును పోలిన గుర్తులను ఎవరికీ కేటాయించ కూడదని తాము ఎన్నో సార్లు ఎన్నికల కమిషన్ కు మొరపెట్టుకున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా తమ మాటను ఈసీని పెడ చెవిన పెట్టడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తొలగించిన రోడ్ రోలర్ గుర్తును తొలగించారని, ఇపుడు మళ్లీ ఎవరి ఒత్తిడితో ఆ గుర్తుని కేటాయించారని ప్రశ్నించారు. ఈసీ ఇప్పటికైనా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని భాను ప్రసాద్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముందు సికింద్రాబాద్ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పి.. మునుగోడులో హామీలివ్వాలని చెప్పారు. సికింద్రాబాద్ ఎంపీగా కిషన్ రెడ్డి కేంద్రం నుంచి చిల్లిగవ్వ కూడా తేలేదన్న ఆయన... మునుగోడులో ఏదో వెలగబెడతారట అంటూ వ్యంగ్యంగా కామెంట్ చేశారు. కేంద్ర మంత్రులు మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మునుగోడులో గెలవడానికి బీజేపీ డబ్బునే నమ్ముకుందని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ కారును పోలిన గుర్తుల విషయంలో ఇప్పటికైనా తన వైఖరి మార్చుకోవాలని చెప్పారు.

## పాల్వాయి సేవలను గుర్తించి
# స్రవంతిని గెలిపించండి

**రాజకీయ బలబలాల వేదికగా మునుగోడు**

**ప్రచారంలో టిఆర్ఎస్, బిజెపిలపై మండిపడ్డ సీతక్క**

**నల్లగొండ,అక్టోబర్18(ప్రజామంటలు):** రాజకీయ బలబలాలను చూపించుకోవడానికే టీఆర్ఎస్, బీజేపీ మునుగోడు ఉప ఎన్నికను తీసుకొచ్చాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గతంలో



పాల్వాయి గోవర్ధన్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకుని ఓటర్లు ఆయన కూతురు పాల్వాయి స్రవంతిని గెలిపించాలన్నారు. ఉప ఎన్నిక ప్రచారంలో ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి మంచి స్పందన వస్తోందన్నారు.

కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు.. ఇప్పుడున్న ధరలను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ములుగు, మునుగోడు నియో జకవర్గాల్లో తనపై ప్రజలు చూపుతున్న అభి మానంలో ఎలాంటి తేడా లేదన్నారు. మునుగోడు ఉద్యమాల, పోరాటల గడ్డ అని, చైతన్యవంతమైన ప్రజలు ఇక్కడ ఉన్నారని సీతక్క అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించేందుకు టీఆర్ఎస్, బీజేపీ డబ్బు సంచులను నమ్ముకున్నాయని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉండి ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే డబ్బుల సంచులు పట్టుకొని వస్తున్నారని, క్షేత్రస్థాయిలో అభివృద్ధి మాత్రం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు ఉప ఎన్నిక బరిలో మొత్తం 47 మంది అభ్యర్థులు ఉన్నారు. నవంబర్ 3వ తేదీన ఉప ఎన్నిక జరగనుండగా, 6వ తేదీన ఫలితాన్ని వెల్లడిస్తారు. మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు కీలకంగా మారింది. మునుగోడు ఉప ఎన్నికలో విజయం సాధిస్తే, రాబోయే ఎన్నికలపైనా ఆ ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని అన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో మునుగోడును సీటును గెలుచుకునేందుకు అన్ని పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

# మునుగోడు ప్రచారంలో టిఆర్ఎస్ జోరు

**నేరుగా ప్రజలను కలుస్తున్న నేతలు**

**ఊరూరా ఎమ్మెల్యేల ప్రచారం**

**నల్గొండ,అక్టోబరు18(ప్రజామంటలు):** మునుగోడులో ప్రచారంలో టిఆర్ఎస్ జోరు కొనసాగిస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఊరూరా ప్రచారం చేస్తున్నారు. నేరుగా ప్రజలను కలిసి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. టిఆర్ఎస్ పథకాలను, అమలవుతున్న కార్యాక్రమాలను వివరిస్తున్నారు. ఈ క్రమంలో మునుగోడు నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, ఆందోల్ ఎమ్మెల్యే కిరణ్ ఓటర్లను కోరారు. మంగళవారం చౌటుప్పల్ మండలంలోని జైకేసారం గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు శేఖర్ రెడ్డి సీపీఎం, సీపీఐ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకుపోతుందని వివరించారు. పేదల అభివృద్ధికి కట్టుబడి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అధికారంలో లేని వ్యక్తులకు ఓటేస్తే అభివృద్ధి జరగదని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఓటువేస్తే అభివృద్ధి మరింత త్వరితగతిన జరుగుతుందని వెల్లడించారు. చౌటుప్పల్ మండలంలోని ఎస్ లింగోటం గ్రామంలో ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సీపీఐ, సీపీఎం కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభాకర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇవాళ మండలంలోని పులలెంల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ప్రభాకర్‌రెడ్డి సతీమణి అరుణ ,కోడలు ప్రతి గడప గడపకు వెళ్లి మహిళ ఓటర్లకు బొట్టుపెట్టారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరిస్తు కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వారి వెంట టీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## గోవా పంచాయితీల్లో
# బిజెపి విజయం

**పనాజి,అక్టోబర్18:** గోవాలోని మూడు జిల్లా పంచాయతీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది. దావోర్లిమ్, రీస్ మాగోస్, కోర్టాలిమ్ జిల్లా పరిషత్ నియోజకవర్గాలకు ఆదివారం ఉప ఎన్నికలు జరగగా, మంగళవారం ఓట్ల లెక్కింపు జరిగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపిన వివరాల ప్రకారం.. బీజేపీ అభ్యర్థులు పరేష్ నాయక్ (దావోర్లిమ్), సందీప్ కాశీనాథ్ బందోద్కర్ (రీస్-మాగోస్), బీజేపీ మద్దతు ఉన్న ఇండిపెండెంట్ మెర్సియానా మెండెస్ ఇ వాజ్ (కోర్టాలిమ్) విజయం సాధించారు.

----------

## బిజెపి నేతతో కెటిఆర్
# మంతనాలు

**హైదరాబాద్,అక్టోబర్18:** మునుగోడు నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత జగన్నాథంతో మంత్రి కేటీఆర్ మాట్లాడిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మునుగోడులో టీఆర్ఎస్ కు సహకరించాలని మంత్రి కేటీఆర్ ఆయనను కోరారు. మీరు కొంచెం సహకరిస్తే.. గట్టుప్పల్‌ను అభివృద్ధి చేసుకుందామని కేటీఆర్ ఆయనతో అన్నారు. రైతుబంధు వందల ఎకరాలున్న భూస్వాములకు ఇవ్వటం కాదు.. వ్యవసాయం చేసే వారికి, కౌలు రైతులకు కూడా ఇవ్వాలని బీజేపీ నేత జగన్నాథం కేటీఆర్‌కు సూచించారు.

## ఐసెట్ మొదటి విడత
# సీట్ల కేటాయింపు

**హైదరాబాద్,అక్టోబర్18:** టీఎస్ ఐసెట్ మొదటి విడుత సీట్ల కేటాయింపు మంగళవారం జరిగింది. ఎంబీఏలో 86.44 శాతం సీట్లు భర్తీ కాగా, ఎంసీఏలో 99.82 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఎంబీఏలో 20,336 సీట్లు భర్తీ కాగా, 3,189 సీట్లు మిగిలాయి. ఎంసీఏలో 2,673 సీట్లు భర్తీ కాగా, కేవలం 3 సీట్లు మాత్రమే మిగిలాయి. ఆయా కాలేజీల్లో సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని ఐసెట్ అధికారులు సూచించారు. ఈ నెల 28 నుంచి 31 వరకు సర్టిఫికెట్లను కాలేజీల్లో సమర్పించాలన్నారు.

## మునుగోడులో అబద్దాల ప్రచారం

**కాంగ్రెస్, బిజెపిలో కూసుకుంట్ల మండిపాటు**

**హైదరాబాద్,అక్టోబర్18:** మునుగోడు ఉప ఎన్నికలో అబద్దాల ప్రచారం సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్‌లు పనిగట్టుకుని తననపై విషం కక్కుతున్నారని టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఓటమి భయంతో వారు విషం చిమ్ముతున్నారని అన్నారు. ఇక్కడ వారు గెలిచిచేసేదేమీ లేదన్నారు. టిఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి ముందుకు సాగగలదని అన్నారు. ఇకపోతే నామినేషన్ రోజు తాను తాగి రాలేదని టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.... వివరించారు. తన ముందు డీజే సౌండ్, మరోపక్క ప్రచార వెహికల్ సౌండ్ తన మొహంపై పడడంతో కన్ఫ్యూజ్ అయ్యానని వివరంగా తెలిపారు. తనను బద్నాం చేయడానికే తాగి నామినేషన్ వేశానని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు రోలర్ గుర్తుతో ఈసారి ఇబ్బంది ఉండకపోవచ్చన్నారు. మునుగోడు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. వచ్చే నెల నవంబర్ 3న మునుగోడు ఉపఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే.

# ఏడాదిలో ఏం అభివృద్ధి చేస్తారు

**మీడియా సమావేశంలో తలసాని**

**మునుగోడు,అక్టోబర్18(ప్రజామంటలు):** మునుగోడు ఎమ్మెల్యేగా పనిచేసిన రాజగోపాల్‌రెడ్డి ఉప ఎన్నికల్లో గెలిస్తే ఏడాదిలో అభివృద్ధి చేస్తానని బీరాలు పలుకుతున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నాంపల్లిలో మంత్రి మీడియాతో మాట్లాడారు. గెలిచిన తరువాత నియోజకవర్గం ముఖం చూడని రాజగోపాల్ రెడ్డిని నియోజకవర్గ ప్రజలు అసహ్యించు కుంటున్నారని తెలిపారు. వ్యక్తిగత స్వార్థం కోసం ఎన్నికలు తీసుకొచ్చిన ఆయనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.కాంట్రాక్టులపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై కనీస అవగాహన లేదని మండిపడ్డారు. గెలిస్తే మునుగోడుకు వెయ్యి కోట్లు తీసుకొస్తానని ప్రచారం చేసుకుంటున్న బీజేపీ అభ్యర్థి దుబ్బాక, హుజూరాబాద్ ఎమ్మెల్యేలు ఎందుకు తీసుకురాలేకపోయారని విమర్శించారు .
బీజేపీ నాయకులు ఏక వచనం తో మాట్లాడడం శోచనీయమని తెలిపారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు బీజేపీ అడ్డదారులు తొక్కుతుందని అందుకు బీజేపి కార్పొరేటర్ వద్ద కోటి రూపాయలు దొరకడం ఒక నిదర్శనమని తలసాని ఆరోపించారు. మునుగోడులో ఫ్లోరోసిస్ లేకుండా చేసిన ఘనత కేసిఆర్‌దేనని మంత్రి పేర్కొన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమాను వ్యక్తం చేశారు.

## 24న తిరుమలలో దీపావళి ఆస్థానం

**తిరుమల,అక్టోబరు18(ప్రజామంటలు):** శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 24న 'దీపావళి ఆస్థానం' నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసింది. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యే అవకాశాలు ఉండటంతో అందుకు అనుగుణంగా బోర్డు ఏర్పాట్లు చేసింది. దీపావళి పర్వదినాన ఉదయం 7 నుంచి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీ మలయప్ప స్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి శ్రీ విష్వక్సేనుల వారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తర్వాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు.
అదేరోజున సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షిస్తారు. దీపావళి ఆస్థానం నేపథ్యంలో అక్టోబర్ 24న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ బోర్డు రద్దు చేసింది.

## శ్రీరాంసాగర్‌లోకి
# కొనసాగుతున్న వరద

**16 గేట్లు ఎత్తి కిందికి నీటి విడుదల**

**నిజామాబాద్,అక్టోబరు18(ప్రజామంటలు):** ఉత్తర తెలంగాణకు జీవనాడిగా ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది. ఎగువన ప్రవాహం రావడంతో ప్రాజెక్టులోకి వరదవచ్చి చేరుతోంది. ప్రాజెక్టు 16 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్సారెస్పీ అధికారులు తెలిపారు. ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి 59 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగులకు గాను ప్రస్తుతం 1090 అడుగుల వరకు నీరు ఉంది. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 90 టీఎంసీల వరకు నీరు నిల్వ ఉందని వివరించారు.జూరాల జలాశయానికి భారీగా వరద వస్తుందని అధికారులు వివరించారు. ప్రాజెక్టుకు 2.40 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 43 గేట్లు ఎత్తి 2.51లక్షల 217 క్యూసెక్కుల నీటిని శ్రీశైలానికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.51 మీటర్లకు 318.130 అడుగుల వరకు నీరు ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ 9.65 టీఎంసీలకు గాను 8.869 టీఎంసీల నీరు నిల్వ ఉందని పేర్కొన్నారు.

## ముసద్దీలాల్ జ్యువెలర్స్‌లో ఇడి సోదాలు

**భారీగా బంగారం స్వాధీనం**

**హైదరాబాద్,అక్టోబరు18(ప్రజామంటలు):** ముసద్దీలాల్ జ్యువెలర్స్ దుకాణాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోమవారం ఏకకాలంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్,విజయవాడల్లో దాడలు సాగుతున్నాయి. ముసద్దిలాల్ జెమ్స్ అండ్ జువెలర్స్‌లో రెండో రోజు ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే సంస్థకు చెందిన బంగారాన్ని పెద్ద మొత్తంలో ఈడీ జప్తు చేసింది. మెటల్స్ అండ్ మినరల్స్ ట్రేడింగ్ కార్పొరేషన్ నుంచి రూ.504 కోట్ల విలువైన బంగారాన్ని ముసద్ధిలాల్ సంస్థ తీసుకుంది. బంగారానికి డబ్బులు చెల్లించక పోగా.. ఆ బంగారాన్ని అంతా విక్రయించినట్టు ఎంఎంటీసీ గుర్తించింది. గతంలో ముసద్దిలాల్ సంస్థకు వన్ టైం సెటిల్‌మెంట్‌కు ఎంఎంటీసీ అవకాశం ఇచ్చింది. ఆ అవకాశాన్ని కూడా సంస్థ వినియోగించుకోలేదు. దీంతో ఫిర్యాదు మేరకు సీబీఐ కేసు నమోదు చేసింది. సీబీఐ కేసు ఆధారంగా ఈడీ మనీ లాండరింగ్ కేసు నమోదు చేసింది. బంగారం అమ్మగా వచ్చిన లాభాలను ఇతర సంస్థల్లో పెట్టుబడులు పెట్టినట్టు ఈడీ గుర్తించింది. 300 కోట్ల విలువైన ఆస్తులను గత ఏడాది ఈడీ అటాచ్ చేసింది. ప్రస్తుతం నిర్వహిస్తున్న సోదాల్లో రూ.200 కోట్ల విలువైన బంగారాన్ని సీజ్ చేసే పనిలో ఈడీ ఉంది. సోమవారం నుంచి వాల్యూ వేటర్ సమక్షంలో ఈడీ బంగారం విలువ కడుతోంది. తెలుగు రాష్ట్రాల్లోని ముసద్దీలాల్ జెమ్స్ అండ్ జ్యువెలరీస్ షాపుల్లో ఈడీ సోదాలు రెండో రోజు కూడా తనిఖీలు కొనసాగిస్తున్నారు. 20 గంటలుగా ఈడీ సోదాలు జరుగుతున్నాయి. ముసద్దీలాల్ బ్యాంక్ లావాదేవీలను అధికారులు పరిశీలిస్తున్నారు. అలాగే షోరూంలోని బంగారం మొత్తాన్ని కూడా లెక్కిస్తున్నారు. బంగారానికి సంబంధించిన రికార్డులను కూడా పరిశీలిస్తున్నారు

## మునుగోడు అభివృద్ధి కావాలంటే
# టిఆర్ఎస్ గెలవాలి

**ప్రచారంలో దోసెలు వేసిన మంత్రి ఎర్రబెల్లి**

**చండూరు,అక్టోబర్18:** తెలంగాణ మాదిరిగానే మునుగోడు అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలంటే టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు. మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా చండూరు 2, 3వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కేసీఆర్‌అన్ని వర్గాలకు అందిస్తున్నారని తెలిపారు. తన స్వార్థం కోసం వేల కోట్లకు అమ్ముడుపోయిన కొందరు ఎన్నికలను తీసుకొచ్చిన బీజేపీ అభ్యర్థిని ఓడించాలని పేర్కొన్నారు. అటువంటి వ్యక్తులకు బుద్ధి చెప్పే అవకాశం వచ్చిందని అన్నారు. ఇంటి పార్టీ టీఆర్ఎస్‌ను, అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని వెల్లడించారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి దేశంలోనే ఎవరూ చేయలేదని అన్నారు. మిషన్ భగీరథతో మునుగోడులో ఎలోరైడ్ లేకుండా చేసిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. అభివృద్ధి గురించి పట్టించుకోని ఇంతవరకు నియోజకవర్గాన్ని ఏలిన పార్టీలను రాజకీయాల నుంచి తరమికొట్టాలని పిలుపునిచ్చారు. కారు తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని వివరించారు. మంత్రి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాలకుర్తి నియోజకవర్గం నుంచి వచ్చిన టీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## రండి..తేల్చుకుందాం
# మీతో ఇక యుద్ధమే..

- కత్తులు..హాకీ స్టిక్స్ ఏదైనా రెడీ
- చీల్చి చెండాడేందుకు సిద్ధం
- వీరావేశంగా హెచ్చరించిన పవన్ కళ్యాణ్
- దాడులుచేస్తే ఇక సహించేది లేదని ఘాటు హెచ్చరిక



**గుంటూరు,అక్టోబర్18:** వైసీపీ ప్రభుత్వంపై పవన్ కల్యాణ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బెబ్బులిలా గాండ్రించారు. దాడులు చేసి వారిపై ఎదురుదాడికి దిగుతామని హెచ్చరించారు. ప్యాకేజీ స్టార్ అనే వెధవల్ని చెప్పుతో కొడతానని చెప్పు చూపించి మరీ పవన్ హెచ్చరించారు. ప్యాకేజీ అనే సన్నాసుల్లారా మెడ పిసికి చంపేస్తానని, తప్పుడు ఆరోపణలు చేస్తే ఇకపై ఊరుకునేది లేదని మండిపడ్డారు. ఇంతకాలం మిమ్మల్ని రక్షించింది మా సహనం అని, మమ్మల్ని తిట్టే ప్రతి వ్యక్తి తోలు ఒలిచేస్తానని పవన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సహనాన్ని అలుసుగా తీసుకుంటే గట్టిగానే సమాధానం చెబుతామన్నారు. మాట్లాడితే మూడు పెళ్ళిళ్ళు చేసుకున్నానంటున్నారని, 'మీరూ చేసుకోండ్రా.. ఎవడొద్దన్నారు?' అని వైసీపీ నేతలను ఉద్దేశించి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఒరెయ్ వెధవల్లారా నేను ఎన్ని పెళ్ళిళ్ళు చేసుకుంటే మీకెందుకురా? మీలా ఒక పెళ్ళి చేసుకుని 30 స్టెప్నీలతో తిరగడం లేదు' అని జనసేనాని విరుచుకుపడ్డారు. 'ఒంటి చేత్తో మెడ పిసికి చంపేస్తా నా కొడకల్లారా' అని పవన్ వైసీపీ నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. 'లండన్, న్యూయార్క్‌లో పెరిగాననుకుంటున్నారా? బాపట్లలో పుట్టా.. గొడ్డు కారం తిని పెరిగా' అని పవన్ చేసిన వ్యాఖ్యలకు కార్యకర్తల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఒంగోలు గోపాలనగరంలో వీధి బడిలో చదివానని పవన్ చెప్పారు. ఇంకోసారి ప్యాకేజీ అని మాట్లాడితే చెప్పు తీసుకుని కొడతానని పవన్ నిప్పులు చెరిగారు. 'వైసీపీతో నేను యుద్దానికి సిద్ధం.. రాడ్‌లతోనా.. హాకీ స్టిక్కులతోనా.. దేంతోనైనా రండి తేల్చుకుందాం.. నేటి నుంచి యుద్ధమే.. మీరు రెడీనా' అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ సై అంటే సై అన్నారు. ఈ రకంగా వైసీపీపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. 'ప్యాకేజ్ స్టార్ అనే సన్నాసుల్లారా పిసికి చంపేస్తా.. చెప్పుతో కొడతా నా కొడకల్లారా. విడాకులు ఇచ్చి మూడో పెళ్లి చేసుకున్నా.. ఒక్క పెళ్లి చేసుకుని 30 మందితో తిరిగే మీరా నాకు చెప్పేది' అంటూ ఆయన తీవ్ర వ్యాఖ్యలతో వైసీపీపై మండిపడ్డారు. వైసీపీ చేసేది అవకాశవాద రాజకీయమని చెప్పిన పవన్ కళ్యాణ్.. ఈరోజు నుంచి యుద్ధమేనని అన్నారు. ఎంతమంది వైసీపీ గుండాలు వస్తారో రండి. 'రాళ్లా..? కర్రలా..? హాకీ స్టిక్కులా..? రండిరా కొడకల్లారా' చూసుకుందాంటూ పవన్ కళ్యాణ్ సవాల్ విసిరారు. గత 8 సంవత్సరాల కాలంలో తాను 6 సినిమాలు చేశానని.. దాదాపు 100 నుంచి 120 కోట్లు సంపాదిం చానని పవన్ కళ్యాణ్ తెలిపారు. పిల్లల ఎఫ్‌డీ నుంచి డబ్బులు విత్‌డ్రా చేసి పార్టీ కార్యాలయాన్ని నిర్మించానని.. సీఎం ఫండ్, ఇతర సేవా కార్యక్రమాలకు రూ. 12 కోట్లు ఇచ్చానని.. అయోధ్య రామాలయానికి రూ. 33 లక్షలు ఇచ్చినట్లు పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. 'నేను వాహనం కొంటే.. అది గిఫ్ట్ ఇచ్చారని అంటారా.. దానికి జీఎస్టీ కూడా కట్టాను. ఎదవల్లారా నా సంపాదన ఎంతో మీకు తెలుసా' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ మంచితనం చూశారని.. ఇకపై మరో రూపం చూస్తారని జనసేనాని ధ్వజమెత్తారు. తనకు రాజకీయం తెలియదన్న వైసీపీకి రాజకీయం ఏంటో చూపిస్తానని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. బూతుల పంచాంగం చెప్పే ప్రతీ వైసీపీ నేతకు ఇదే నా వార్నింగ్' అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. వైసీపీ నేతలంతా చెడ్డవాళ్లు కాదని.. బాలినేని లాంటి మంచివారూ ఆ పార్టీలో ఉన్నారని.. ఆయనకు థ్యాంక్స్ అని పవన్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రతీ ఒక్కరికి భావస్వేచ్ఛ ప్రకటన ఉందని.. మాట్లాడొచ్చునని డీజీపీ అన్నారన్న పవన్ కళ్యాణ్.. భారత రాజ్యాంగం ఇచ్చిన భావ ప్రకటనా స్వేచ్ఛతోనే తాను మాట్లాడుతున్నానని అన్నారు. అలాగే తెలంగాణలో జనసేన పోటీపై క్లారిటీ ఇచ్చారు పవన్ కళ్యాణ్. ఏపీ అభివృద్ధి తెలంగాణకు చాలా అవసరమన్న పవన్ అక్కడ ఏడు నుంచి 14 అసెంబ్లీ స్థానాల్లో రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేస్తామని చెప్పారు.

ఈ విషయంలో క్యాడర్‌ను దిశానిర్దేశర చేశారు. ఇకపోతే తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కనిపించిన ఐక్యత ఇక్కడి నేతల్లో ఎందుకు కనిపించడం లేదన్నారు.



## మునుగోడు భూములపై
# టీఆర్ఎస్ కళ్లు

**కబ్జాలకు ప్లాన్ చేస్తున్న గులాబీరాయుళ్లు**

**ప్రచారంలో విరుచుకుపడ్డ బండి సంజయ్**

**ఓటమి భయంతోనే ఊరుకో ఇన్‌ఛార్జ్ : డీకే అరుణ**

**టిఆర్ఎస్ ఇన్నాళ్లు ఎందుకు పట్టించుకోలే**

**అభివృద్ధిపై అబద్దాలు చెప్పడం అలవాటే**

**ప్రచారంలో కెసిఆర్‌పై బాబూమోహన్ సెటైర్లు**

**నల్లగొండ,అక్టోబర్18(ప్రజామంటలు):** మునుగోడు భూములపై టీఆర్ఎస్ నేతల కళ్లు పడ్డాయని.. టీఆర్ఎస్ గెలిస్తే ఆ భూములు కబ్జా చేస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లిలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్వేలో బీజేపీ గెలుస్తుందన్న సమాచారంతో కేసీఆర్‌కు జ్వరం పట్టిందన్నారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలయ్యాయన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో ఓటుకు రూ.40 వేలు పంచేందుకు టీఆర్ఎస్ సిద్ధమైందని ఆయన తెలిపారు. అక్రమంగా సంపాదించిన డబ్బులను వెదజల్లుతున్నారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా టీఆర్ఎస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే వందమంది ఇన్ చార్జ్ లను నియమించిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినప్పుడు టీఆర్ఎస్‌కు ఓటమి భయం ఎందుకని ప్రశ్నించారు. సొంత పార్టీ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలవలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్ర ప్రజల ఆశ, ఆకాంక్షలను మునుగోడు ప్రజలు నెరవేరుస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూర్ మండలం కొండాపురం, నేర్మాట గ్రామాల్లో డీకే అరుణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఉప ఎన్నిక సందర్భంగా నియోజక వర్గంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజలకు మటన్, చికెన్‌లు పంచుతున్నారంటూ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడులో 57 ఏళ్ల పైబడిన వారికి పింఛన్లు ఇవ్వలేదన్నారు. చాలా గ్రామాల్లోనూ 'మిషన్ భగీరథ' నీళ్లు రావడం లేదన్నారు. పాలమూరు, రంగారెడ్డిని దత్తత తీసుకుని ప్రతి ఎకరానికి నీరు ఇస్తానని హామీ ఇచ్చి ఎందుకు ఇవ్వలేదని కేసీఆర్ ను ప్రశ్నించారు. 'రైతుబంధు, దళితబంధు, గిరిజనబంధు పేర్లు చెప్పి మిగతా సంక్షేమ పథకాలను నిలిపివేశారు. ఇక ఎక్కడుంది బంగారు తెలంగాణ' అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసాన్ని కల్పించలేక పోయిందని చెప్పారు. భారతదేశ కీర్తిని పెంచే శక్తి బీజేపీ పార్టీకి మాత్రమే ఉందన్నారు. అవినీతి నాయకులకు బీజేపీ పార్టీ మీటర్లు పెడుతుంది గానీ, రైతులకు మాత్రం పెట్టదన్నారు.

**ఇన్నాళ్లు ఎందుకు పట్టించుకోలే : బాబూమోహన్**

ఆపదలో ఉన్న వారిని ఆదుకునే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికే మునుగోడు ఉప ఎన్నికలో ఓట్లు వేసి గెలిపించాలంటూ బీజేపీ నాయకుడు, మాజీ మంత్రి బాబుమోహన్ పిలుపునిచ్చారు. ఇన్నాళ్లు మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ మరిచి పోయారంటూ మండిపడ్డారు. ఇన్నాళ్లు అధికారంలో ఉండి కూడా ఎందుకు పట్టించుకోలేదని అన్నారు. కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత నియోజకవర్గాల్లో మాత్రం అభివృద్ధికి కోసం నిధులు విడుదల చేస్తారు గానీ, మిగతా నియోజక వర్గాలను మరిచిపోతారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాలు ఆడే ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ మాత్రమే అన్నారు. 'బాబుమోహన్ అబద్దాలు చెప్పి నవ్వించడు. నిజాలు చెప్పి నవ్వించే వ్యక్తి' అని వ్యాఖ్యానించారు. మునుగోడు మండలం చల్మెడ గ్రామంలో బాబుమోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. మునుగోడు ఉప ఎన్నిక బరిలో మొత్తం 47 మంది అభ్యర్థులు ఉన్నారు. నవంబర్ 3వ తేదీన ఉప ఎన్నిక జరగనుండగా, 6వ తేదీన ఫలితాన్ని వెల్లడిస్తారు. మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు కీలకంగా మారింది.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**బిజెపి నియోజకవర్గం నేత శైలెందర్ రెడ్డి**

**జగిత్యాల అక్టోబర్ 18 ( ప్రజామంటలు):** ఎల్లమ్మతల్లి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలు, సుభిక్షంగా ఉండాలని జగిత్యాల నియోజకవర్గం బీజేపీ నాయకులు డాక్టర్ ఎడమల శైలెందర్ రెడ్డి ప్రార్థించారు. సారంగాపూర్ మండలం



లక్ష్మీదేవిపల్లెలో ఎల్లమ్మ బోనాల పండగ జరుపుకుంటున్న సందర్భంగా గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు వెళ్లి ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని పూజలు చేశారు. డాక్టర్ ఎడమల శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ....అదేవిధంగా దేవతలను పూజించి పంటల దిగుబడి పెరుగాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆ దేవతలను మనస్ఫూర్తిగా ప్రార్థి0చినట్లు తెలిపారు. ఆయన వెంట కంచర్ల నరేష్, ఏలేటి రాజేశ్వర్ రెడ్డి, సంతోష్, పుట్ట అంజి, దీటి వెంకటేష్, వేణు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### ఎస్.ఆర్.ఆర్. తోట వద్ద

# పేకాట రాయుళ్ల అరెస్ట్

**వరంగల్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** పీఎస్ మిల్స్ కాలనీ పరిధిలోని ఎస్ఆర్ఆర్ తోట వద్ద కొందరు పేకాట ఆడుతున్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ బృందం దాడులు



నిర్వహించి పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ 19,000/- నగదు, మొబైల్ ఫోన్లు-4, స్వాధీనం చేసుకున్నారు. నిందితులను, వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల కోసం మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించారు.

### బీ.సీ. లకు చట్టసభల్లో 50 శాతం

# రిజర్వేషన్లు అమలు చేయాలి

**జగిత్యాల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** పార్లమెంట్లో బీ.సీ. బిల్లు పెట్టి చట్టసభల్లో 50% శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 న పార్లమెంట్ వద్ద తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ బీ.సీ. సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. కావున ఈ నెల 20న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దీనికి సంబంధించిన కార్యక్రమంలో బీ.సీ. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బి.సి నాయకులు చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... పార్లమెంటు వద్ద ధర్నాతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలసి బీసీ బిల్లు పెట్టాలని ఒత్తిడి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ. సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జీకూరి శ్రీహరి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజాల రమేష్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

**సికింద్రాబాద్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** కుల సంఘమైన, ఏదేని సంస్థ , సమాజం అయినప్పటికీ ఐక్యతతో పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఎమ్మెల్సీ , ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాశ్ అన్నారు. మంగళవారం బండ ప్రకాశ్ జన్మదిన వేడుకలను ముదిరాజ్ నాయకులు,



అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. బండ ప్రకాశ్ ను ఆలిండియా కోలీ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్, నాయకులు గుండ్లపెల్లి శ్రీనివాస్ లు అభినందించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

### గ్రామపంచాయతీ కార్యాలయంలో

# "అధికారులు కనబడడం లేదు"

**సైదాపూర్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** వే-సైదాపూర్ మండల్ గుండ్లపల్లి గ్రామంలోని, గ్రామపంచాయతీ కార్యాలయం తలుపులు వేసి ఉండడం గమనార్థకం? గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, కార్యదర్శులు ఎవరూ కనబడుటలేదు ? పంచాయతీ సభ్యులు ఎవ్వరు సమయపాలన పాటించడం లేదని, మధ్యాహ్నం 12 గంటలకు కూడా




పంచాయతీ, తలుపులు తెరవకపోవడం ఎంతో ఆశ్చర్యకరమని, గ్రామస్తుల సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక గ్రామ పంచాయతీ కార్యాలయం కిటికీలకు, తలుపులకు తమ సమస్యలను చెప్పుకుంటూ ఉన్నారు. ఇలా అయితే గ్రామ అభివృద్ధి ఎలా కొనసాగుతుందని గ్రామ పంచాయతీ కార్యాలయ సభ్యులు ఆలోచించాలని గ్రామస్తులు కోరారు.

# ఆర్టీసీ చైతన్య కళాబృందంచే ప్రజల వద్దకే ఆర్టీసీ

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18 (ప్రజామంటలు):** ఆర్టిసి ఎండి విసి సజ్జనార్ ఆదేశాల మేరకు మెట్ పల్లి డిపో మేనేజర్ లక్ష్మీ ప్రసూన , మరియు అసిస్టెంట్ మేనేజర్ రాజయ్య, ఏడిసి నాగన్న, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉపేందర్ ఆధ్వర్యంలో నేడు అమ్మకపెట్, ఏర్దండి, వర్షకొండ, డబ్బా గ్రామంలో ఆర్టీసీ చైతన్య కళాబృందం టీమ్ లీడర్ సాంబయ్య తో పాటు కళాకారులు శంకర్, రాజు, శ్రీనివాస్, ఎల్లస్వామి, రమేష్, వెంకటస్వామి, శ్రీను కుమార్ వారిచే కళా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఆర్టీసీ కల్పిస్తున్నటువంటి రాయితీల గురించి, ఆర్టీసీ పలు పథకాల గురించి, పాసుల గురించి, పాటల ద్వారా నాటికల ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, ప్రైవేటు వాహనాల ప్రయాణం ప్రమాదకరం అని తెలుపుతూ పాటలు పాడారు. ఆర్టీసీ బస్సులను ఎలాంటి అడ్వాన్స్ లేకుండా కిరాయికి ఇస్తారని తెలిపారు, నిరుద్యోగ యువకులకు లైట్ వెహికల్ లైసెన్స్ కలిగి ఉండి జగిత్యాల డిపోలో హెవీ డ్రైవింగ్ లైసెన్స్ లో శిక్షణ ఇచ్చి హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించి రానున్న రోజుల్లో ఆర్టీసీ లోనే ఉద్యోగ ఉపాధి కల్పించేటువంటి చక్కని పథకాన్ని ప్రవేశపెట్టింది ఆర్టీసీ. ఆర్టీసీ నూతనంగా ప్రవేశపెట్టిన లాజిస్టిక్స్ ఆర్గో సర్వీసులను అందరూ వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు. ఆర్టీసీ సంస్థ ప్రజలది దీనిని కాపాడుకోవాల్సినటువంటి బాధ్యత కూడా మనపైనే ఉంది. కావున మనమంతా ఆర్టీసీ బస్సులోనే సురక్షిత ప్రయాణం చేస్తామని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగలి





పెల్లి లక్ష్మణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమకొండ చిన్న రాజన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి

# వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

**జగిత్యాల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఈరోజు జిల్లా లో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది. వార్షిక శిక్షణలో



భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అదేవిధంగా ఏమైనా అల్లర్లు సంభవించినప్పుడు అల్లరి మూకలను చదరగోట్ట దానికి వజ్ర వెహికల్ ని ఉపయోగించే విధానాన్ని వజ్రా వెహికల్



ఉపయోగించి అల్లరి మూకలు చదరగొట్టడాని కి సంబంధించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువలను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినదించారు. ఈ శిక్షణలో డీఎస్పీలు రామాంజనేయులు, ప్రకాష్, రవీంద్ర రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ వామన మూర్తి, నవీన్, సి.ఐ. లు ఎస్.ఐ. లు రిజర్వ్ ఎస్సై లు, సివిల్ మరియు ఏ.ఆర్. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### మూల రాంపూర్ సర్పంచ్ 'సంతోష్' ఆత్మహత్య

# కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18 (ప్రజామంటలు):** మండలంలోని మూల రాంపూర్ కు చెందిన సర్పంచ్ సుంచు సంతోష్ ఆర్థిక ఇబ్బందులతో ఆదివారం తన వ్యవసాయ భూమిలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య కు చేసుకున్నాడు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన వంతు సహాయంగా 20.000 అందజేశారు. మరియు ఎమ్మెల్సీ నిధుల నుండి ఐదు లక్షల మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం ప్రజా ప్రతినిధుల ప్రాణాలు తీస్తుంది. అభివృద్ధి పనులు చేసిన నిధులు మంజూరు కాక సర్పంచులు అప్పుల పాలవుతున్నారు. సకాలంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో చేసిన అప్పు రెట్టింపు అవుతుంది. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యకు పాల్పడుతున్నరని అన్నారు. ప్రభుత్వమే బాధ్యత వహించాలని సకాలంలో నిధులు మంజూరు కాకపోవడంతోనే చేసిన అప్పులు తీర్చే మార్గం కానరాక సర్పంచ్ సంతోష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న గ్రామ పంచాయతీల



ఆదాయానికి మించి కాంట్రాక్టులు చేయించడంతో గ్రామపంచాయతీలు కనీసం వాయిదాలు కూడా కట్టలేని దుస్థితిలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రభంజనం

**హుజూరాబాద్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల సొసైటీ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి అండర్- 14 క్రీడా పోటీలను ఈనెల 13, 14,15 తేదీలలో మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల/కళాశాల, గన్నేరువరం ఏ రామకృష్ణ కాలనీ లో నిర్వహించడం జరిగింది. ఈ క్రీడల్లో మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల (బాలుర) వీణవంక ఏ హుజురాబాద్ విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. చెస్ లో ప్రథమ స్థానం, 400 మీటర్ లో ప్రథమ స్థానం, రిలే లో ప్రథమ స్థానం, లాంగ్ జంపులో ప్రథమ స్థానం, కబడ్డీలో ద్వితీయ, ఖోఖో లో ద్వితీయ స్థానం, 100 మీటర్స్ లో ద్వితీయ స్థానం మరియు హై జంప్ లో తృతీయ స్థానం గెలుపొంది ఓవరాల్ ఛాంపియన్షిప్ ను కైవాసం చేసుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు కరీంనగర్ జిల్లా కన్వీనర్ మధుసూదన్ చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది. వీరికి ఉత్తమ శిక్షణ ఇచ్చిన పాఠశాల పిఈటి ఇమ్మడి భరత్ కుమార్ ను మరియు క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపాల్



ప్రకాష్ కోయల్ కార్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే క్రీడ పోటీలకు కబడ్డీలో ఎన్ అంజి, జి. స్వాగత్, కౌశిక్, ఖోఖోలో ఎన్. చందు, ఎస్. నాగరాజు, వాలీబాల్ లో బి. ప్రణయ్ మరియు చెస్ లో జి. రామ్ చరణ్ అనే విద్యార్థులు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, డిప్యూటీ వార్డెన్ సరిత భాయ్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



గొల్లపల్లి మండల ఫోటో %ఆ% మిక్సింగ్ యూనియన్ ఎన్నికలలో ప్రెసిడెంట్ గా కొల్లూరు స్వామి, సెక్రటరీగా గొల్లపల్లి సంతోష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గా సుద్దాల శేఖర్, జాయింట్ సెక్రెటరీ గా నీలం శీను, కోశాధికారిగా బొడిగె గంగాధర్ లు ఎన్నికయ్యారు. గుండరాజు రాంప్రసాద్ రత్నం, చిత్రసత్యం పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ఏ.ఈ. అఖిల్‌కు సన్మానం

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18 (ప్రజామంటలు):** ఉత్తమ మిషన్ భగీరథ ఏఈ గా పనిచేస్తున్న అఖిల్ కు ఉత్తమ అవార్డును మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల



మీదుగా అక్టోబర్ 14న వరంగల్ లో అవార్డు అందుకున్న సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మండల ఫోరం అధ్యక్షులు పోనకంటి వెంకట్, మండల కో ఆప్షన్ సభ్యులు చిన్నారెడ్డి,ఎంపిటిసి జలేష్, నాయకులు సుదర్శన్ పాల్గొన్నారు.

### చండూరులో బ్రాహ్మణ

# ఆత్మీయ సమ్మేళనం

**ఎల్కతుర్తి అక్టోబర్ 18 (ప్రజామంటలు):** మునుగోడు నియోజకవర్గంలో చండూరు మండల కేంద్రంలో బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న హుస్నాబాద్



ఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్. మునుగోడు ఎలక్షన్లలో ఎలాగైనా టిఆర్ఎస్ పార్టీ గెలవాలని వేద బ్రాహ్మణులచే పూజా కార్యక్రమం నిర్వహించి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. గ్రామంలో ఆత్మీయ సమ్మేళనంలో బ్రాహ్మణులంతా టిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటామన్నారు.

# చెక్ కాలనీకి వక్ఫ్ భూమి కేటాయింపు హర్షణీయం

**మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి**

**సికింద్రాబాద్ అక్టోబర్ 18 ( ప్రజామంటలు):** సనత్ నగర్ లోని చెక్ కాలనీకి వక్ఫ్ భూమిని కేటాయించడం పట్ల మాజీ మంత్రి, ఎన్.డీ.ఎమ్.ఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ మర్రి శశిధర్ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీవుల్లాఖాన్, జిల్లా కలెక్టర్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. చాలా కాలంగా పెండింగ్ లో ప్రధాన డిమాండ్లలో ఇది ఒకటని అన్నారు. కాలనీలోని వక్ఫ్ బోర్డు భూమిని కమ్యూనిటీ ప్రయోజనాల కోసం ఫెడరేషన్ కు కేటాయించడం కోసం పెద్ద మొత్తంలో డబ్బును వక్ఫ్ బోర్డుకు చాలా



ఏండ్ల కిందనే చెల్లించారని ఆయన గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డు భూమిని ఫెడరేషన్ కు వారం రోజుల్లో అప్పగిస్తామని మంత్రి తలసాని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఇది నిజమైన దీపావళి అని, వక్ఫ్ భూమిని అప్పగించిన తర్వాత దానిని ఎలా అభివృద్ధి చేయాలనేది ఫెడరేషన్ పెద్దలతో మంత్రి చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఫెడరేషన్ పెద్దలు సదరు భూమిని సాధ్యమైనంతవరకు ఉత్తమమైన రీతిలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, సిటీలోని ఇతర కాలనీలకు ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని మర్రి శశిధర్ రెడ్డి ఆకాంక్షించారు.

# అంద గాన కళాకారులకు సహాయం

**మెట్ పల్లి అక్టోబర్ 18 (ప్రజా మంటలు):** మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అంగడి బజార్లో మంచిర్యాల్ కు చెందిన అంద గాన కళాకారులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటుకం రాకేశ్ ఆధ్వర్యంలో నాలుగు చెద్దర్లు, నగదు



పారితోషకం అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ.... లయన్స్ క్లబ్ వారు పేదలకు ఇటువంటి సహాయం కు ముందుంటారని గతంలో మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఉచిత వైద్య శిబిరాలు కంటి శిబిరాలు అలాగే ప్రభుత్వ కళాశాల హాస్టల్ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సామాగ్రి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటుకం రాకేష్, ఇల్లెందుల శ్రీనివాస్, ఇందూరు రాకేశ్, కోట గంగ జీవన్, మహాజన్ నర్సింలు, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, మహాజన్ శివకుమార్, బస వెంకట నర్సింగ్ రావు, నాంపల్లి చిన్న శ్రీనివాస్, సుంకం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### సాగంటి మంజులకు కీర్తి కిరీటి

## జాతీయ టాలెంట్ అవార్డు

**హన్మకొండ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండమీది రాజన్ బాబు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న వారికి కీర్తి కిరీటి జాతీయ టాలెంట్ అవార్డుల



ప్రధానోత్సవ కార్యక్రమంలో హన్మకొండ గోపాలపురానికి చెందిన సాగంటి మంజులను జాతీయ టాలెంట్ అవార్డుతో సత్కరించారు. సాగంటి మంజుల బి.ఎడ్ కళాశాల అధ్యాపకురాలిగా, రిపోర్టర్ గా, నేను సైతం ఫౌండేషన్ కన్వీనర్ గా, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అఫ్ ఇండియా స్టేట్ ఆక్టివ్ మెంబర్ గా, డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలిగా ఎన్నో సేవలందిస్తున్న తనకి ఈ అవార్డు రావడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, ఈ అవార్డుతో సమాజ సేవలో ఇంకా బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ రాజన్ బాబు తో పాటు శైలజ భరత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దృశ్య కళల సంఘం ఛైర్ పర్సన్, భక్త రామదాసు, పదకొండవ తరానికి చెందిన వారసులు కంచర్ల శ్రీనివాస్, శ్రీనాథ కవి సార్వ భౌముని వారసులు కాగురి శ్రీనివాస శర్మ, డాక్టర్ సుమన్ శర్మ, వీణ సరస్వతి (సినీ నటి) తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**మెట్ పల్లి అక్టోబర్ 18 (ప్రజామంటలు):** మెట్ పల్లి జిల్లా కలెక్టర్ రవి మెట్ పల్లి వెల్లుల్ల రోడ్డులో నూతనంగా నిర్మాణం జరుగుతున్న వెజిటేబుల్ నాన్



వెజిటేబుల్ మార్కెట్ ను నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.... నాణ్యతగా ఉండాలని పనులు త్వరత్వరగా పూర్తి చేయాలని పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో తాను పరిశీలన వస్తానని అన్నారు. తొందరగా నాణ్యత లోపం లేకుండా పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుంటారని త్వరగా ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ అరుణశ్రీ, ఆర్డీవో వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కోరుట్ల మెట్పల్లి డిఈ, ఏఈ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల పనితీరును తనిఖీ

### మండల సూపర్వైజర్ స్వరాజ్యం

**సైదాపూర్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండల్ బొమ్మల్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాని



వే-సైదాపూర్ మండల సూపర్వైజర్ స్వరాజ్యం (ఆడిటింగ్ ) ఆఫీసర్, తనిఖీ చేశారు. బొమ్మకల్ అంగన్వాడి కార్యకర్త ఆర్ కాంత అంగన్వాడీలో పలు సమస్యలను సూపర్వైజర్ అయిన స్వరాజ్యం దృష్టికి తీసుకువెళ్లారు. అంగన్వాడీలో విద్యార్థులు , ఆహార పరిస్థితులను, పిల్లల పౌష్టిక ఆహార పరిస్థితులను తెలియజేశారు. అంగన్వాడీలోని మూత్రశాలను పరీక్షించి తగిన రిపేర్లు చేయించాలని అంగన్వాడి కార్యకర్త అయిన ఆర్. కాంత, పిల్లల తల్లిదండ్రులు కోరారు. అంగన్వాడీలో మూత్రశాల అవసరమని పిల్లలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అంగన్వాడి లోనికి కోతుల బెడద ఉందని అలాగే వృక్షాలు భవనానికి అనుకొని ఉండటం వల్ల కీటకాలు, విష సర్పాలు లోనికి రావడం జరుగుతుందని, పిల్లలకు ప్రాణాపాయము ఉందని పలుమార్లు గ్రామ సర్పంచి, వివరించడం జరిగిందని పేర్కొన్నారు.

### బిరా బిరా కృష్ణమ్మ..

## శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద

కృష్ణా నదీ వరద ప్రవాహం కొనసాగుతున్నది. ఎగువ నుంచి దిగువ ప్రాజెక్టులకు వరద పోటెత్తుతున్నది. నదీ పరీవాహక ప్రాంతాలతో పాటు ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం ప్రాజెక్టులో గంట గంటకు పెరిగి జలాశయం నిండుకుండలా మారింది. ఎగువ నుంచి ప్రాజెక్టులోకి ప్రస్తుతం 3లక్షల క్యూసెక్కులకుపైగా ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నది. దీంతో అధికారులు జలాశయం పదిగేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టు గేట్లద్వారా 1,66,624 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా ద్వారా 27,212 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తున్నది. అలాగే సుంకేశుల నుంచి 66,176 క్యూసెక్కులు, హంద్రీ నుంచి 117 క్యూసెక్కులు వస్తుండగా.. సాయంత్రానికి 3.30లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రికార్డయినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం జలాశయం నుంచి 2.79లక్షల క్యూసెక్కులను దిగువకు వదులున్నామని.. కుడి, ఎడమగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుందని అధికారులు వివరించారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.70 అడుగులున్నది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215.807టీఎంసీలు కాగా.. 213.88 టీఎంసీలుగా ఉన్నది

## ఉపాధి హామీ సీనియర్ మెట్లకు పరిహారం చెల్లించాలి

**జనగామ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తూ తమ విలువైన సమయాన్ని కోల్పోయిన సీనియర్ మేట్లను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని, వారికి తగిన రీతిలో పరిహారం చెల్లించాలని, చదువుకున్న అర్హులైన వారికి వీళ్ళ అసిస్టెంట్లుగా అవకాశాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రఘునాథపల్లి మండలంలో కడారి ఐలయ్య అధ్యక్షతన స్థానిక వైశ్య భవన్ జరిగిన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ విధుల్లో నుంచి తొలగించిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని నడిపింది. ఆయా గ్రామాల్లోని సీనియర్ మేట్లేనని అన్నారు. రెండు సంవత్సరాల పాటు వీరిని కరివేపాకుల వాడుకొని ప్రస్తుతం ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకున్న తర్వాత గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోతుకనూరి ఉపేందర్, నాయకులు గంగాపురం మహేందర్, కడారి ఐలయ్య, నాల్కంపల్లి దావీదు, గడ్డం ఆనందం, సంకె రామ్ నాగేష్, ఆకునూరి వెంకటేశ్వర్లు, కనక రాజు, నర్సింలు, నరేందర్, కృష్ణ మూర్తి, కడారి కోమలత, రాధిక



తదితరులతో పాటు మండలంలోని సీనియర్ మేట్లు, మెట్లు, వ్యవసాయ కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 23న బిల్డింగ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్ మహాసభ

**జనగామ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** దేశంలో రాష్ట్రంలో పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మికులకు శాపంగా మారాయని బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జనగామ పట్టణ కార్యదర్శి రాగల అంజయ్య అన్నారు. మంగళవారం జనగామలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సెస్సు వెల్ఫేర్ బోర్డులో కోట్ల రూపాయలు నిధులు ఉన్న కార్మిక సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఖర్చు పెట్టడం లేదన్నారు. కార్మికుల కష్టార్జితంతో పోగైన నిధులను లేబర్ అధికారులు ప్రభుత్వం ఇష్టానుసారంగా దుబారా చేస్తుందన్నారు. జిల్లాలో వెల్ఫేర్ బోర్డులో సుమారుగా 30 వేల మంది పేర్లు నమోదు చేసుకున్నారని రెన్యువల్ చేసుకోని వారు పదివేల మంది వరకు ఉన్నారని భవిష్యత్తులో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా ద్వితీయ మహాసభలో చర్చించి రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలోని భవన నిర్మాణ కార్మికులు ఈనెల 23న జరిగే మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ నాయకులు గుండె మల్లేష్, నల్ల



యాకయ్య, బిక్షపతి, బి. నాగరాజ్, మబ్బు శంకర్, మచ్చ వెంకన్న, పి. పోషల్ల మరియమ్మ, ఉమా, ఎర్ర అనిత, వేముల మౌనిక, బిరు లావణ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నోట్ బుక్స్ పంపిణీ

**మెట్ పల్లి అక్టోబర్ 18 (ప్రజామంటలు):** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో నోట్ బుక్స్ పంపిణీ చేసిన జిల్లా వంజరి సంఘం అధ్యక్షులు బొమ్మెల శంకర్. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థిని, విద్యార్థులు చక్కగా చదువుకుంటూ అన్ని రంగాల్లో రాణించాలని జగిత్యాల జిల్లా వంజరి సంఘం అధ్యక్షులు బొమ్మెల శంకర్ వంజరి విద్యార్థులకు సూచించారు. మంగళవారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ద్వారా వచ్చిన నోటుబుక్ లను పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షులు శంకర్ వంజరి మాట్లాడుతూ విద్యార్థులు ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా పోటీతత్వంతో చదివి ఉన్నత చదువులతో రానించి తోటి సమాజానికి దేశానికి తమ వంతు సేవలు అందించే విధంగా ఉన్నతంగా ఎదగాలని అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం బాధ్యతగా ప్రతి విద్యా సంవత్సరం జిల్లాల వారిగా పాఠశాల పిల్లలకు ఉచితంగా నోట్ బుక్కులు విడుదల చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వంజరి సంఘం అధ్యక్షులు బొమ్మిళ శంకర్ వెంట ఆమందు కృష్ణ, మటేరి రంజిత్



కుమార్, నవ్వోతూ రాజేందర్, ధాత్రిక మహిపాల్, లక్ష్మినారాయణ తదితర వంజరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పందిరి కూరగాయల సాగుతో అధిక లాభాలు

**చిగురుమామిడి అక్టోబర్ 18 (ప్రజామంటలు):** మంథని లోని ఆరేంద గ్రామంలో నిర్వహిస్తున్న కూరగాయల పందిరి సాగుతో రైతులు అధిక లాభాలు సాధిస్తున్నారని రైతులు కూరగాయల పందిరి సాగు వైపు దృష్టి సారించాలని కరీంనగర్ జిల్లా క్లస్టర్ ఇంచార్జ్ పి. అనంత్ తెలిపారు. మంథని అరేంద వాతావరణ నిర్ధారణ పథక పనుల క్షేత్ర పర్యటన కరీంనగర్ జిల్లా క్లస్టర్ ఇంచార్జ్ పి. అనంత్ క్లైమేట్ ప్రోటీన్ ప్రాజెక్టు రెండో దశలో జరిగిన పనులను మంగళవారం సందర్శించినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ లో వారు మాట్లాడుతూ.... మంథని లోని ఆరేందలో పందిరి కూరగాయలు, డ్రిప్పు అలాగే ఆగ్రో ఆర్టికల్చర్ మామిడి మొక్కలను పెట్టుకునే రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పందిరి కూరగాయల సాగు చేస్తున్న రైతు మిట్ట సడవలి కూరగాయల సాగు దారా ఆర్థిక లాభాలను పొందవచ్చును అని తెలిపారు. అలాగే పంట మార్పిడి విధానాలతో పాటు సేంద్రీయ పద్ధతిలో కూరగాయలు పండించడం ద్వారా ఎక్కువ రేటుకు మార్కెట్లో గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి



సంపత్ కుమార్, ఫీల్డ్ స్టాప్ శేఖర్, తిరుపతి, వాటర్షెడ్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కమిటీ సభ్యులు జనార్ధన్, మహేందర్, రాజేందర్, యుగంధర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి పోషక ఆహారాన్ని అందించాలి

- కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

**జమ్మికుంట అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి అంగన్వాడి కేంద్రంలో మంగళవారం జరిగిన పోషణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ దీనిలో భాగంగా తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించడం జరిగింది. వారికి అంగన్వాడి కేంద్రంలో పోషకాహారంతో కూడిన ఆహారం ఇవ్వడం జరుగుతుందని అలాగే వైద్యపరంగా అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందని తల్లులందరూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలని ప్రతి మంగళవారం అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి వయసుకు తగ్గ బరువు ఉన్నారా లేదా చూసుకోవాలని అందరూ అనీమియా టెస్టులు చేసుకోవాలని గర్భిణీ స్త్రీలందరూ పౌష్టికాహారం తీసుకోవాలని సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, డిస్టిక్ హెల్త్



ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, సిడిపిఓ భాగ్యలక్ష్మి, సూపర్వైజర్ రత్నకుమారి మరియు అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యాక్ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

**ఎల్కతుర్తి అక్టోబర్ 18 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో న్యాక్ సంస్థ ఆధ్వర్యంలో పదిహేను రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించబడును అని ఎల్కతుర్తి మండల భవన కార్మిక కూలి సంరక్షణ సంఘం అధ్యక్షుడు రేణిగుంట్ల సాంబయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ లో ఆయన మాట్లాడుతూ.... లేబర్ కార్డు ఉన్నవారు వయసు 18 నుంచి 45 సంవత్సరాలు గలవారు ఇట్టి శిక్షణా తరగతులకు అర్హులన్నారు. శిక్షణలో ఉచిత మధ్యాహ్న భోజనం సదుపాయం టీ షర్ట్ సేఫ్టీ హెల్మెట్ ఉచిత స్టేషనరీ రోజుకు 300 రూపాయలు శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇస్తామన్నారు. శిక్షణ తరగతులకు హాజరు అయ్యేవారు ఫోటోలు లేబర్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ జతపరిచి ఎల్కతుర్తి మండలంలోని శ్రీ శక్తి భవనంలోని న్యాక్ అధికారి శ్రీనివాస్ కు అందజేయాలని కోరారు భవన కార్మికులు అందరూ ఈ సంస్థకు అర్హులేనని చెప్పారు.



### కోవిడ్‌తో తల్లిదండ్రులను కోల్పోయి

## అనాథైన విద్యార్థికి చేయూత

**జనగామ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** కోవిడ్ వల్ల తల్లిదండ్రులను కోల్పోయి అనాథైన కడవెండి గ్రామానికి చెందిన బాలికకు ఆర్థిక సహాయం అందజేసి భరోసా కల్పించారు. జనగామ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి సమక్షంలో బచ్పన్ బచావో ఆందోళన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎ. వెంకటేశ్వర్లు సహకారంతో



కోవిడ్ వల్ల తల్లిదండ్రులను కోల్పోయి అనాథలు కాబడిన దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన బాలికకు సెయింట్ జాన్స్ చర్చి హైస్కూల్ అలుమిని అసోసియేషన్ బాలిక ఇంటర్మీడియట్ కాలేజీ ఫీజు అక్షయ జూనియర్ కాలేజీ వడ్డేపల్లి, వరంగల్ యాజమాన్యానికి 37 వేల రూపాయల చెక్కు అందజేశారు. జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి జయంతి మాట్లాడుతూ.... వీరికి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. క్లిష్ట పరిస్థితులో స్వచ్ఛంద సంస్థలు సహాయం అందించారని, జిల్లాలో ఇంకా ఎవరైనా పిల్లలు దీన పరిస్థితులలో ఉండే జిల్లా బాలల పరిరక్షణ విభాగాన్ని సంప్రదించమని కోరారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి ఎల్. రవికాంత్, ఎసిడిపిఒ విజయలక్ష్మి, ఐసిపిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 24న శ్రీవారి ఆలయంలో

## దీపావళి ఆస్థానం

తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 24 న 'దీపావళి ఆస్థానం' నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసింది. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యే అవకాశాలు ఉండటంతో అందుకు



అనుగుణంగా బోర్డు ఏర్పాట్లు చేసింది. దీపావళి పర్వదినాన ఉదయం 7 నుంచి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీ మలయప్ప స్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి శ్రీ విష్వక్సేనుల వారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తర్వాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. అదేరోజున సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షిస్తారు. దీపావళి ఆస్థానం నేపథ్యంలో అక్టోబర్ 24న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ బోర్డు రద్దు చేసింది.

## గోవిందుడి హుండీ గలగల!

### శ్రీవారికి ఏడు నెలల్లో రూ.911.19 కోట్లు

### కరోనా తర్వాత భారీగా భక్తుల కానుకలు

తిరుమల ఏడుకొండల స్వామికి ఏడు నెలల్లో ఏకంగా రూ.911.19 కోట్ల హుండీ ఆదాయం లభించింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కానుకలు భారీగా సమకూరుతున్నాయి. కొవిడ్ కారణంగా దాదాపు రెండేళ్ల పాటు పరిమిత భక్తులతో తిరుమల కొండలు వెలవెలపోయింది. 2020 మార్చి 21 నుంచి జూన్ 7 వరకు 79 రోజుల పాటు భక్తులకు స్వామివారు దూరమయ్యారు. ఆ తర్వాత కొవిడ్ నిబంధనలతో దర్శనాలను తిరిగి ప్రారంభించినా పరిమిత సంఖ్యలోనే భక్తులను అనుమతించారు. కొవిడ్ ప్రభావం తగ్గాక ఈ ఏడాది మార్చి నుంచి భక్తులను దర్శనాలకు భారీగా అనుమతించడంతో పాటు ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలనూ టీటీడీ తిరిగి ప్రారంభించింది. అప్పటినుంచి కొవిడ్ ముందుకంటే భారీగా హుండీ ఆదాయం సమకూరడం మొదలైంది. మార్చి నుంచి సెప్టెంబరు వరకు ఏకంగా రూ.911.99 కోట్లు సమకూరడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఆగస్టులో ఏకంగా రూ.140.07కోట్ల ఆదాయం రావడం టీటీడీ చరిత్రలోనే రికార్డు. కొవిడ్ ముందు వరకు రూ.3కోట్ల హుండీ ఆదాయం వస్తేనే రికార్డు అనుకునేవారు.

ప్రస్తుతం రోజూ సగటున రూ.3కోట్ల నుంచి రూ.4కోట్ల వరకూ సమకూరుతోంది. టీటీడీ ప్రవేశపెట్టిన 2022-23 వార్షిక బడ్జెట్‌లోనూ హుండీ ఆదాయం రూ.వెయ్యి కోట్లు వస్తుందని అంచనా వేశారు. అయితే ఏడు నెలల్లోనే ఆ లక్ష్యానికి చేరువైంది. 2021-22 బడ్జెట్‌లో హుండీ ద్వారా రూ.1,131 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినా.. కరోనా కారణంగా రూ.933 కోట్లు మాత్రమే లభించింది. అలాగే 2020-21లోనూ కేవలం రూ.731 కోట్లే సమకూరింది.

## శ్రీశైలం ప్రాజెక్టు 9 గేట్ల ద్వారా నీటి విడుదల

శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతోంది. అధికారులు ప్రాజెక్ట్ 9 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్ వే ద్వారా 2.25 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల , సుంకేశుల, హంద్రీ నుంచి శ్రీశైలానికి 3.45 లక్షల క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు 884.60 అడుగల వరకు నీరు ఉంది. పూర్తి నీటి నిల్వ 215.80 టీఎంసీలకు గాను 213.40 టీఎంసీల నీరు నిల్వ ఉందని తెలిపారు. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేసిన 65,961 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు




# వారసుడి నుంచి లిరికల్ సాంగ్ విడుదలకు సన్నాహాలు

## గాయని జోనితా గాంధీతో గాత్రం కలిపిన విజయ్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కథానాయకుడిగా టాలీవుడ్ లో 'వారసుడు' చిత్రంతో ఎంట్రీ ఇస్తోన్న సంగతి తెలిసిందే. వంశీ పైడి పల్లి దర్శకత్వం వహిస్తోన్న సినిమా పై తెలుగు..తమిళ్ రెండు భాషల్లోనూ భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న యూనిట్ ప్రచారం పనులు మొదలు పెట్టే పనిలో బిజీ అవుతోంది. ఈ నేపథ్యంలో లిరికల్ సాంగ్స్ ని రిలీజ్ చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటికే మొదటి సింగిల్ ని దీపావళికి కానుకగా విడుదల కానుందని తెలుస్తోంది. తాజాగా ఈ పాటకి సంబంధించి మరింత అప్ డేట్ అందుతోంది. ఆ పాటకు 'రంజితమే ఏ రంజితమే' అనే ట్రాకత్ తో సంగీత ప్రియుల ముందుకు తీసుకొస్తున్నట్లు సమాచారం. అయితే ఈ పాటలో విజయ్ కూడా స్వరం కలిపినట్లు తెలుస్తోంది.పాట మధ్యలో విజయ్ తన గాత్రాన్ని వినిపించబోతున్నారుట. తెలుగు..తమిళ్ రెండు భాషల్లోనూ ఆలపించినట్లు సమాచారం. వాస్తవానికి పాటని ఆలపించేది జోనితా గాంధీ. ఆమెతో పాటు విజయ్ కూడా పాటలో భాగమవుతున్నట్లు తెలుస్తోంది. పాట ఆద్యంతం శ్రోతల్ని విశేషంగా ఆకట్టకుంటుందని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తుంది. ఈ సినిమాలో థమన్ కంపోజింగ్ వైవిధ్యంగా ఉంటుందని...తన పాత శైలిని విడిచిపెట్టి కొత్త పంథాలో బాణీలు సమకూర్చినట్లు సమాచారం. ట్యూన్స్ విషయంలో విజయ్ కూడా థమన్ పాటు ట్రావెల్ అయినట్లు వినిపిస్తుంది. ఇటీవలి కాలంలో విజయ్ సినిమాలు మ్యూజికల్ గా మంచి విజయం సాధిస్తున్నాయి. ఈనేపథ్యంలో వారసుడు సినిమా విషయంలో అంతే జాగ్రత్త తీసుకున్నట్లు తెలుస్తోంది. సినిమాలో విజయ్ కి జోడీగా రష్మిక మందన్న నటిస్తోంది. ఆమె పాత్రకు నటన పరంగా చాలా స్కోప్ ఉందని వినిపిస్తుంది. తెలుగు డెబ్యూ కావడంతో విజయ్ రొమాంటిక్ సన్నివేశాల్లో సైతం కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే రష్మిక రొమాంటిక్ సన్నివేశాల్లో టాలీవుడ్ లో ఫేమస్ అయింది. మరి విజయ్ తో రొమాన్స్ ఏ రేంజ్ లో ఉంటుందో చూడాలి. ఇంకా ఈ చిత్రంలో జయసుధ.. ప్రకాష్ రాజ్.. ప్రభు.. శ్రీకాంత్.. యోగి బాబు.. శరత్కుమార్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే కోలీవుడ్ లో పెద్ద ఎత్తున బిజినెస్ జరుగుతున్నట్లు సమాచారం.



# పుష్ప గెటప్‌లో నాని దసరా పోస్టర్

## సోషల్ మీడియాతో నెటిజన్ల సెటైర్లు

నేచురల్ స్టార్ నాని,నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి కీర్తి సురేశ్ జంటగా 'దసరా' చిత్రంలొ నటిస్తున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఇది సింగరేణి బొగ్గు గనుల నేపథ్యంలో రూపొందే రూరల్ యాక్షన్ డ్రామా అని తెలుస్తోంది. అయితే నాని లుక్ అచ్చు పుష్పలో బన్నీని పోలి ఉందని ఇప్పుడు సోషల్ మీడియా కోడై కూస్తోంది. 'దసరా' సినిమా కోసం నాని తొలిసారిగా రఫ్ అండ్ రగ్గడ్.. ఊర మాస్ అవతార్ లోకి మారిపోయాడు. కీర్తి సురేష్ సైతం డీ గ్లామర్ లుక్ లో కనిపించింది. ఇప్పటికే ఫస్ట్ లుక్ – గ్లిమ్ప్స్ మరియు 'ధూమ్ ధామ్ దోస్తానా' ఫస్ట్ సింగిల్ లో నాని మేకోవర్ ఆకట్టుకుంది. ఇటీవల కీర్తి పుట్టినరోజు సందర్భంగా ఆమె పోషిస్తున్న వెన్నెల పాత్రకు సంబంధించి న లుక్ ని కూడా రివీల్ చేశారు. అయితే నాని – మహానటి గెటప్స్ చూసిన తర్వాత 'దసరా' చిత్రాన్ని 'పుష్ప' తో కంపేర్ చేస్తూ.. నెటిజన్లు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. గతేడాది బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన 'పుష్ప: ది రైజ్' సినిమాలో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ రా అండ్ రస్టిక్ లుక్ లో పుష్పరాజ్ గా అందరినీ ఆశ్చర్యపరిచాడు. శ్రీవల్లి గా హీరోయిన్ రష్మిక మందన్నా సైతం డీ గ్లామర్ లుక్ తో మెప్పించింది. అయితే ఇప్పుడు 'పుష్ప' ప్రధాన పాత్రలతో 'దసరా' జంట సామీప్యతను కలిగి ఉండటాన్ని గమనించవచ్చు. చింపిరి జుట్టు – గుబురు గడ్డంతో మాసిన లుంగీ చొక్కా ధరించి 'పుష్ప' లో అల్లు అర్జున్ ఎలా అయితే మాస్ లుక్ లో కనిపించాడో.. ఇక్కడ 'దసరా' చిత్రంలో నాని కూడా అలానే కనిపించాడు. అదే సమయంలో పసుపు రంగు చీరలో రష్మిక మందన్న ఎలా అయితే ఉందో.. కీర్తి సురేష్ కూడా పెళ్లి కుతురిగా ముస్తాబై కనిపించింది. ఇప్పుడు ఈ రెండు చిత్రాలను పోలుస్తూ.. ఇప్పుడు మీమర్స్ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. 'పుష్ప 2' ఇదేనంటూ 'దసరా' చిత్రాలతో మీమ్స్ చేస్తున్నారు. అల్లు అర్జున్ ని నాని ఫాలో అవుతున్నాడంటూ వ్యాఖ్యానిస్తున్నారు. 'దసరా' అనేది తెలంగాణా ప్రాంతంలోని సింగరేణి బొగ్గు గనుల నేపథ్యంలో తెరకెక్కుతున్న రూరల్ మాస్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్. ఇందులో హీరోహీరోయిన్లు తొలిసారిగా తెలంగాణా యాసలో మాట్లాడనున్నారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్‌తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తుండగా.. సత్యన్ సూర్యన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. 'దసరా' చిత్రాన్ని 2023 శ్రీరామ నవమి సందర్భంగా మార్చి 30న విడుదల చేయనున్నారు.







## చిత్రంలో రోమాన్స్‌తో పాటు..

# వల్గారిటీకి దూరం

## చిత్రంలో సాయిపల్లవి ఎంపిక తీరు అదే

## లిప్‌లాక్ సీన్స్‌పై ఓ డైరెక్టర్‌కు వార్నింగ్

సాయిపల్లవి కథల ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆషామాషీ కథల్లో నటించదు. పాత్రలో అసభ్యత ఉండ కూడదు. గ్లామర్ సీన్లు..పెదవి ముద్దులు ..రొమాంటిక్ సీన్లు అంటే గిట్టవు. అవి ఉంటే ఎన్ని కోట్లు పారితోషికం ఆఫర్ చేసినా నో చెప్పేస్తుంది. మనీ కాదు..సినిమాలో మ్యాటర్ ఉండాలి. అంతకు మంచి తన పాత్రకు ప్రాముఖ్యత ఉండాలి అని కరాఖండీగా చేప్పేస్తుంది. అవన్నీ పక్కాగా ఉంటేనే ప్రాజెక్ట్ కి సంతకం చేస్తుంది. రొమాంటిక్ సీన్సు గురించి సంతకం పెట్టే ముందు అడుగుతుంది. అన్నీ తనకి అనుకూలంగా ఉంటనే కమిట్ అవుతుంది. లేదంటే నో చెప్పేస్తుంది. మెగాస్టార్ చిరంజీవితో డాన్సుల్లో పోటీ పడాలి తప్ప! చెల్లెలు పాత్ర చేస్తే ఏం కిక్కేం వస్తుందని మెగా ఆఫర్ ని వదులకున్న ఘనాపాటి. అలాంటి బ్యూటీని దర్శకుడు ఓ విషయంలో బాగానే ఇబ్బంది పెట్టినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని స్వయంగా సాయిపల్లవినే రివీల్ చేసింది. ఆ మధ్య ఓ సినిమాలో ఎలాంటి రొమాంటిక్ సీన్లు లేవని ఒప్పుకుందట. అయితే సగం సినిమా షూటింగ్ పూర్తయ్యాక లిప్ లాక్ సీన్ చేయాలని ఆ మూవీ డైరెక్టర్ సాయి పల్లవిపై ఒత్తిడి తీసుకొచ్చాడట. కమిట్ మెంట్ ఇచ్చావ్..తప్పక చేసి తీరాలని పట్టుబట్టాడుట. కానీ అందుకు సాయి పల్లవి ఏమాత్రం ఒప్పుకోలేదుట. సినిమా అయినా వదిలేస్తాను గానీ..అలాంటి సీన్లలో నటించనని కరాఖండీగా చేప్పేసిందిట. అయినా ఈ విషయాన్ని నాకు ముందు చెప్పలేదుగా..మధ్యలో ఈ తిక మకలేంటని బదాయించేసిందట. ఇలాంటి కిరికిరిలు పెట్టి ఇబ్బందలు పెట్టాలని చూస్తే తానేంట చూపిస్తానని హెచ్చరించింది. దీంతో ఈ విషయం హీరోకి తెలియడంతోనే వెంటనే ఆయన రంగంలో కి దిగి దర్శకుడిని ఒప్పించాడుట. తాను చేయను అని చెప్పినప్పుడు ఇబ్బంది పెట్టకూడదని సర్ది చెప్పి బ్యాలెన్స్ షూటింగ్ కి ఎలాంటి అంతరాయం కలగకుండా చూసినట్లు తెలుస్తోంది. ఇదే సందర్భంలో సదరు హీరో డైరెక్టర్ కి జాగ్రత్తలు సూచించినట్లు తెలుస్తోంది. అయితే సాయి పల్లవి ఆ డిటైల్స్ వెల్లడి చేయలేదు.

# బాలీవుడ్‌లో అవార్డుల మాఫియా

## కాశ్మీర్ ఫైల్స్ డైరెక్టర్ హీట్ కామెంట్స్

## 'ది కాశ్మీర్ ఫైల్స్'.. సినిమాతో దేశవ్యాప్తంగా పాపులారిటీ సాధించిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి.

ఎటువంటి అంచనాలు లేకుండా విడుదలైన సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.350 కోట్లకి పైగా కలెక్షన్లని సాధించింది. అలాగే.. బాలీవుడ్ తోపాటు దేశవ్యాప్తంగా జరిగే పలు విషయాలపై సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ విమర్శలు చేస్తుంటాడు. తాజాగా మరోసారి బాలీవుడ్ చిత్ర పరిశ్రమపై, అక్కడి అవార్డుల కార్యక్రమంపై విమర్శలు చేశాడు. వివేక్ తాజాగా చేసిన ట్వీట్‌లో.. 'బాలీవుడ్ అవార్డ్స్ మాఫియా ఎలా పని చేస్తుందో తెలిసి షాక్ అయ్యాను. ఉదాహరణకు, ఈ సంవత్సరం ఒక కలర్‌ఫుల్ స్టార్ తీసిన రెండు సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. ప్రేక్షకులకు తిరస్కరించినప్పటికీ మొత్తం 10 శాతం అవార్డులను పొందగలిగారు. అవార్డులలో మాఫియా ఎంత ఉంటుందో.. అవార్డులను అమ్మకం గురించి తెలిసింది. కానీ బాలీవుడ్ మాత్రం మౌనంగానే ఉండిపోయింది' అని వెటకారంగా రాసుకొచ్చాడు. అంతేకాకుండా.. ఆ పోస్ట్‌లోని కామెంట్స్‌లోనే 'దయచేసి బాలీవుడ్‌లో అవినీతి అవార్డ్స్ మాఫియా గురించి మీ వ్యూని ఇక్కడ కామెంట్స్ చేయండి' అని వివేక్ రాసుకొచ్చాడు. దాంతో.. 'ఆ కలర్ ఫుల్ స్టార్ రణ్‌వీర్ సింగ్' అని ఓ నెటిజన్.. 'ప్రపంచంలోని అతి పెద్ద మాఫియాల్లో బాలీవుడ్ ఉంటుంది. నిజానికి హాలీవుడ్ కంటే చాలా పెద్దది' అని ఇంకొకరు.. 'చాలామంది తమ బ్లాక్ మనీని బాలీవుడ్‌లో పోసి.. తెల్లగా మార్చుకుంటున్నారు' అని మరొకరు కామెంట్స్ చేశారు. మరో నెటిజన్ అయితే.. 'మీరు చెప్పింది నిజమే.. బాలీవుడ్‌లో అవార్డ్స్ అంటేనే అవినీతి. నిజానికి.. ఉత్తమ నటుడు అవార్డు రణ్‌వీర్ సింగ్‌కి బదులు సర్దార్ ఉద్ధమ్ సినిమాకి గానూ విక్కీ కౌశల్‌కి రావాలి' అని రాసుకొచ్చాడు.



# ఆ ఇద్దరితో భారీ చిత్రం తీస్తా: అల్లు అరవింద్





రామ్ చరణ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.. ఇద్దరూ మెగా ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరోలే. భారీ బ్యాక్ గ్రౌండ్ ఉన్నప్పటికీ తమదైన టాలెంట్ తో అంచెలంచెలుగా ఎదుగుతూ అటు చరణ్ ఇటు బన్నీ.. పాన్ ఇండియా స్థాయిలో స్టార్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నారు. అలాంటి ఈ హీరోలు ఇద్దరు కలిసి ఓ మల్టీస్టారర్ సినిమా వస్తే.. ఆ ఊహే ఎంత అద్భుతం. రామ్ చరణ్–అల్లు అర్జున్ కాంబోలో మల్టీస్టారర్ సినిమా చేయాలని బలంగా కోరుకుంటున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ ఆశగా ఉన్నారు.తన కొడుకు బన్నీ మేనల్లుడు చరణ్ తో మల్టీస్టారర్ చేయాలని ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నారట. ఈ విషయాన్ని ఆయన స్వయంగా వెల్లడించారు. అంతేకాదు టైటిల్ కూడా లాక్ చేశారు. చరణ్– అర్జున్ అన్న టైటిల్ రెడీగా ఉందని అంటూ తాజాగా ప్రముఖ పాపులర్ టీవీ షో 'ఆలీతో సరదాగా' లో అల్లు అరవింద్ వెల్లడించారు. 'భవిష్యత్తులో గీతా ఆర్ట్స్ బ్యానర్ పై రామాయణం సినిమా కూడా ఆలోచనలో ఉందన్నాడు. ఈ క్రమంలోనే గీతా ఆర్ట్స్ లో అల్లు అర్జున్ రామ్ చరణ్ లతో మల్టీస్టారర్ చేయాలని అనుకుంటున్నాను. అందుకోసం పదేళ్ల క్రితం 'చరణ్ – అర్జున్' అనే టైటిల్ ను రిజిస్టర్ చేయించా. ఆ టైటిల్ ని ఇప్పటికీ ప్రతి ఏడాది రెన్యువల్ చేస్తున్నాను. ఎప్పటికైనా సరే ఈ సినిమా పట్టాలెక్కుతుందనే ఆశ నాకు బలంగా ఉంది' అంటూ చెప్పుకొచ్చారు.

# పాత భార్యతో కొత్త ఇంట్లోకి..

## ధనుష్ గృహప్రవేశంపై సర్వత్రా టాక్

వీరి మధ్య ఏర్పడిన మనస్పర్థలు విడాకుల వరకు దారి తీశాయి. జనవరి నుంచి వీరిద్దరూ వేర్వేరుగా జీవితాన్ని గడుపుతున్నారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. కాగా.. ఈ జంట మళ్లీ కలిసి పోయినట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. వీరి భవిష్యత్ దృష్ట్యా ధనుష్ దంపతులను ఒక్కటి చేసేందుకు సూపర్‌స్టార్ రజనీకాంత్, ధనుష్ తండ్రి, దర్శకుడు కస్తూరిరాజా, వారి సన్నిహితులు చేసిన కృషి ఫలించినట్టు సమాచారం. అయితే.. ధనుష్, ఐశ్వర్య మాత్రం మళ్లీ కలిసే అంశంపై ఇప్పటి వరకు పెదవి విప్పలేదు. నేపథ్యంలోనే ధనుష్, ఐశ్వర్య కొత్త సంవత్సరంలో కొత్త జీవితాన్ని ప్రారంభించ నున్నారనే వార్త చక్కర్లు కొడుతోంది. దాని కోసమే వారు కొత్త ఇంటిని నిర్మిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చెన్నైలోని పోయస్ గా÷–డ్గ÷న్‌లో రూ.100 కోట్లకు పైగా వ్యయంతో ధనుష్ ఓ సువిశాలమైన ఇంటిని నిర్మిస్తున్నారు. ఈ ఇంటి నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. కొత్త సంవత్సరంలో గృహ ప్రవేశం జరిగే అవకాశం ఉంది. ఈ గృహ ప్రవేశాన్ని తన భార్య ఐశ్వర్య, పిల్లలతో కలిసి చేయాలని ధనుష్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఇంటిలోనే కొత్త జీవితాన్ని ప్రారంభించే ముందు ధనుష్ – ఐశ్వర్య సంయుక్త ప్రకటన చేసే అవకాశం ఉందని వారి సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com